అన్ని చర్మ వ్యాధులకు
అమృతాంజన్
వాడండి!
తామరమందునే

ఆంధ్రపత్రిక

అన్ని నొప్పులకు
అమృతాంజనము
-60-
సంవత్సరముల
నవన పరిశోధనల!

THE ANDHRA PATRIKA- MADRAS. సంపుటం 42 సంచిక 204 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO మంగళవారం 25-10-1955 Reg No M. 1118 6 పేజీలు 1 అణా

బాపూజీ జన్మదినం నాటికి కొత్త రాష్ట్రాల అవతరణ

ఆంధ్ర మరాఠీ ప్రాంతాల అభిమతాలను పునరాలోచించే అవకాశం

శాసనసభల రద్దు అనవసరమని భావన

ఎన్నికల సన్నాహాలకు వ్యవధి చాలునని పంత్ హామీ

న్యూఢిల్లీ, అక్టోబరు 23. వచ్చేసంవత్సరం అక్టోబరులో అనగా బాపూజీ జన్మదినం నాటికి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణాన్ని సమాప్తి చేయడం సమంజసం అని రాష్ట్ర ముఖ్యమంత్రుల సభలో ఏకగ్రీవంగా నిశ్చయించినట్లు తెలుస్తున్నది. అంతేకాక ఇందు నిమిత్తం 1957 జాతీయ ఎన్నికలను వాయిదా వేయవలసిన అవసరం లేదని గూడా వీరు భావించినట్లు విదితం అవుతున్నది.

ఫజలాలీ సంఘ సిఫార్సులను ఏ పద్ధతిలో అమలుజరపవలసిందీ గూడా వీరు నిర్ణయించుకున్నారు. రాజ్యాంగంలోని 3 వ సూత్రం ప్రకారం అన్ని రాష్ట్రాల శాసనసభల అభిప్రాయాలను ముందుగా తెలుసుకుంటారు. ఇది వచ్చే ఫిబ్రవరి రెండో వారం నాటికి పూర్తి అయిపోతుంది. ఆ అనంతరం మే నెలలో రాష్ట్రపునర్వ్యవస్థీకరణం బిల్లును పార్లమెంటు పరిశీలిస్తుంది.

ఈనిర్ణయాలతో ఫాజిల్ కేసుల్లో నిరాశ్రయులయ్యే ఏర్పడిఉన్న తరతమ అసమానతలూ రద్దుచేయాలని ముఖ్యమంత్రులు నిశ్చయించారు. దానితో రాజప్రముఖ్ పదవి అంతమయిపోతుంది. అధికరణ కేసులో రెండు రకాల రాష్ట్రాలుమాత్రం ఉంటాయి. (1) రాష్ట్రాలు (2) కేంద్రపాలిత ప్రాంతాలు. ఇది సబబైన పద్ధతిఅని అనుకున్నారు.

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణం జరగడం వల్ల పరిపాలనకు ఉద్యోగాలకు సంబంధించిన ఎన్నో క్లిష్టసమస్యలు ఉత్పన్నము అవుతాయి. ఇలాటివాటిల్లో ఉద్యోగాలలో తగుమార్పులు, ఆస్తి పాస్తులు పంపిణీలు మొదలైనవి ముఖ్యమైనవి.

క్షేమయాలు చేసేముందు ముఖ్యమంత్రులు కేరళలో ఫజలాలీసంఘ సిఫార్సులపై వివరిస్తున్న వివిధభావాలను పరిశీలచేశారు. జాతీయ ఎన్నికలను వాయిదావేయడం అనవసరమని కొందరు భావించినా, మరికొందరు 1956 అక్టోబరు 1957 ఫిబ్రవరినెలల లో పలు నియోజకవర్గాల పునర్విభజన, ఎన్నికలకు సంబంధించిన ఇతర ఏర్పాట్లు పూర్తిఅవుతాయా అన్న అనుమానాన్ని వెల్లడించారు. కేంద్రమంత్రి పండిత పంత్ ఇలాటి అనుమానం అవసరమనీ ఆ వ్యవధి చాలదన్న భయం అవసరమనీ అన్నారు.

ఆంధ్రరాష్ట్ర సామ్యం

కొత్తరాష్ట్రాలను ఎప్పుడు ప్రారంభించాలి అనే విషయమైనూ కొంతమంది ముఖ్యమంత్రులు అక్టోబరు నెలకు ముందే ఈ రాష్ట్రాలను ఏర్పాటు చేయడం మంచిదని చెప్పారు. కాని ఈ పునర్వ్యవస్థీకరణం వల్ల ఉత్పన్నం అయ్యే సమస్యల దృష్ట్యా అక్టోబరే సరియైన సమయంగా నిర్ణయించారు. ఇందుకు ఆంధ్రరాష్ట్ర నిర్మాణాన్ని ఉదాహరణగా దూషించారు. ప్రభుత్వ అర్థిక సంవత్సరంలో ద్వితీయార్థకాలం అనేలా మంచే ప్రారంభిమవుతుంది అందువల్ల అక్టోబరునెల డబ్బు లెక్కలను స్పష్టంగా తేల్చడానికి అనువుగా ఉంటుంది. అందువల్లనే మొదట అనుకున్నట్లు ఆంధ్రరాష్ట్రాన్ని ఆగస్టు 15 వ గాక ఆడిటర్ జనరల్ సలహాను పురస్కరించుకొని అక్టోబరు 1 వ తేదీనాడు అవతరింపజేశారు.

ఈ బాదం విన్నతర్వాత సభలో పాలామందికి అక్టోబరులో రాష్ట్రాల అవతరణ జరగడమే వచ్చింది. పైగా అక్టోబరులో మహాత్మాగాంధీ జన్మదినం వస్తుంది. ఆ ఉత్సవ సందర్భంలో రాష్ట్రాలను అవతరింపజేయడం మంచిపని ముఖ్యమంత్రులందరూ ఒప్పుకున్నారు.

త్వరలో అన్ని రాష్ట్రాల శాసనసభల సమావేశాలు జరుగుతాయి. ఫజలాలీ సంఘనివేదికను చర్చిస్తారు. చర్చల సారాంశాన్ని కేంద్రానికి నివేదిస్తారు. ముఖ్యంగా తీవ్రవిమర్శలను గాటికి వచ్చిన సమాధానాలను పంపుతారు.

మే నెలలో పూర్తి

ఈ తతంగం పూర్తిఅయినతర్వాత

రాష్ట్రాల పునర్నిర్మాణసంఘుని నివేదికను చర్చించడానికి యీనెల 22 23 తేదీలలో, ఢిల్లీలో సమావేశమైన వివిధరాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధానమంత్రి నెహ్రూతో ప్రసంగిస్తున్న దృశ్యం.

విశాలాంధ్ర సభపై హైదరాబాదు కాంగ్రెసు అధ్యక్షుని నిషేధం!

తెలంగాణా ప్రతినిధులను చిక్కున పెట్టటం ఇష్టంలేక రాజమండ్రి సమావేశం వాయిదా

విజయవాడ, అక్టోబరు 23 తెలంగాణా కాంగ్రెసువాదులూ, కాంగ్రెసు శాఖాసభ్యులూ రాజమండ్రిలో జరిగే విశాలాంధ్ర మహాసభకు వెళ్ళకూడదని హైదరాబాద్ కాంగ్రెసు అధ్యక్షుడు నిషేధించినందువల్ల, అక్టోబరు 29 న జరుపుదామనుకొన్న ఆ మహాసభను నిరవధికంగా వాయిదా వేసినట్లు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు ప్రకటించారు.

"హైదరాబాదు కాంగ్రెసు కార్యవర్గం ఈనెల 13, 14 లలో సమావేశమై చేసిన తీర్మానానికి, తెలంగాణా ప్రతినిధులు ఇలా అర్థం చెప్పుకున్నారు. ఈ అర్థనిర్వచనం వారికు నచ్చకపోయినా, మొత్తంమీద శ్రీ నరసింగరావు అజ్ఞమత్రోనిపుచ్చి ఈ సభకు హాజరుకావలసిందిగా తెలంగాణా కాంగ్రెసు వాదులకూ శాసనసభ్యులకూ నేను చెప్పలేను అలా చేసి, వాళ్ళని ఇరకాటంలో పెట్టటం నా అభిమతంకాదు" అని శ్రీ కాళేశ్వరరావు వివరించారు. "అందుకు ఈ మహాసభ ఏర్పాటు చెయ్యడంలో ఉద్దేశం ఆంధ్ర తెలంగాణా వాయకులంతా కలుసుకుని మాట్లాడుకోవడానికి వీలు కలిగిందడం ఇప్పుడు ఈ నిషేధం విధించడంతో అసలు లక్ష్యమే దెబ్బతింటున్నది. ఇంత సభ ఎందుకని నిరవధికంగా వాయిదా వేశాను" అని ఆయన అన్నారు.

నవంబరులో జరగవచ్చు

విశాలాంధ్ర మహాసభ జరుపడానికి అనుమతించమని కోరుతూ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్‌కు తాను లేఖ వ్రాశానుని అనుమతి లభిస్తే సభ నవంబరులో జరుగుతుందనీ ఆయన తెలియచేశారు.

హైదరాబాదు శాసనసభ హక్కుల నిర్లక్ష్యం

ఫజులాలీ సంఘ సిఫార్సులపై శ్రీ రాజలింగం విమర్శ

ఖమ్మంమెట్టు అక్టోబరు 24: విశాలాంధ్ర విషయమై చర్చించి నిర్ణయించే అధికారం ప్రస్తుత శాసనసభకు లేదని ఫజలాలీ సంఘం ఎలా ఊహించగలిగారో తమకు అర్థం కాలేదనీ మిగతా రాష్ట్రాల శాసనసభలకు ఈ అధికారం వున్నప్పుడు హైదరాబాదు శాసనసభకు మాత్రం ఎందుకు ఉండరాదో ఆలోచించాలనీ పబ్లిక్ వర్క్సు శాఖ ఉపమంత్రి శ్రీ రాజలింగం అన్నారు.

శ్రీ రాజలింగం పట్టణ కాంగ్రెసు ఏర్పాటు చేసిన కాంగ్రెసు కార్యకర్తల సభలో మాట్లాడుతూ ఆయనపై అభిప్రాయాలు వెలిబుచ్చారు.

ఫజలాలీ సంఘం విశాలాంధ్ర నిర్మాణానికి అంగీకరించినా, దానికి విధించిన సంవత్సరాల గడువు పెట్టడంతో పరిస్థితి అంతా మారిపోయిందనీ, అంతా బట్టి కావట్లుగానూ, ఉభయ వాదాలనూ బలపరచేదిగానూ తయారైందనీ ఆయన అన్నారు. తెలంగాణా విషయంలో వారు చేసిన సిఫార్సులకు చెప్పిన కారణాలు బలహీనంగా ఉన్నవని అన్నారు.

శాసనాల సమన్వయం అవసరం

"మనరాష్ట్రంలో శాసనాలు, భూసంస్కరణలూ మొదలయిన వాటికి ఆంధ్రలో పరిస్థితులకూ సమన్వయం దర్శడానికి ప్రయత్నించాలి. ఇవన్నీ సమన్వయం కుదరడానికి వీలులేని గడ్డు సమస్యలేమీకావు. గడువుపొడిగించి విశాలాంధ్ర నిర్మాణం జరుగుతుందనే నట్టి నిర్ణయమైనా ప్రస్తుతం జరిగితీరాలి. మిగతా విషయాలు రాష్ట్ర శాసనసభ చర్చించి తేల్చాలి.

కేంద్రానికి స్పష్టభావాలు లేవు

ఆంధ్రానికి తనవిషయంలో ఇంకా స్పష్టమైన అభిప్రాయాలు ఏర్పడ్డట్లు కన్పించడం కేంద్రం తెలంగాణా ఏర్పాటుచేయాలి అంటే, పరిస్థితులను బట్టి ఆలోచించుకోవచ్చు కాని అంతరరూ, విశాలాంధ్ర నిర్మాణానికి ప్రయత్నాలు చెయ్యకుండా ఉండరాదు. ఆలోచన పేరిట ప్రజల వాంఛను వాయిదా వేయనిస్వరాదు" అని శ్రీ రాజలింగం అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం

ఉస్మానియా విశ్వవిద్యాలయం గురించి ప్రస్తావిస్తూ విశ్వవిద్యాలయ బోధనాభాషగా తెలుగే ఉండాలని హిందీని రెండవభాషగా స్వీకరించడానికి ఎవరికీ అభ్యంతరం ఉండదు ఆయన అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని హిందీ కేంద్రంగా మార్చే విమిత్తం కేంద్రప్రభుత్వ పరంచేసి, తిన్నారా వచ్చే ప్రతిఫలంతో మరొక విశ్వవిద్యాలయం నెలకొల్పుతోవాలనీ వస్తున్న మూడవసలహాను గురించి ప్రస్తావించి, ఇది ప్రజల అభీష్టం కాదనీ ఆయన అన్నారు. (స్వ ని)

కొందరు ముఖ్యమంత్రుల ప్రత్యేక సంప్రదింపులు

ఆంధ్ర సమస్య త్వరగా తేల్చడం సబబని అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబరు 23 బొంబాయి, మధ్యప్రదేశ్, ఆంధ్రా, తెలంగాణా రాష్ట్రాల విషయంలో ఫజలాలీ సంఘ సిఫార్సులను సవరించక తప్పనిస్థితి ఏర్పడవచ్చు నన్న భావం ఇక్కడ రెండురోజులు జరిగిన ముఖ్యమంత్రుల చర్చల అనంతరం ప్రబలం అవుతున్నట్లు కన్పిస్తున్నది. ఇలాటి రాష్ట్రాల జాబితాలోనే పంజాబును గూడా చేర్చుతున్నారు.

ఆంధ్ర తెలంగాణా విషయంలో ఈ రెండింటినీ 1961 జాతీయ కలపరాదనీ ఫజలాలీ సంఘం కొన్ని చురకలతో సూచించింది. అయితే ఈ సిఫార్సును మన్నిస్తున్న తెలుగు ప్రజలకన్నా, గర్జిస్తున్న తెలుగు జనమే ఈ రెండు రాష్ట్రాలలోనూ ఎక్కువగా వున్నారని, విడిగా వుంచవలసుకున్న తెలంగాణాలో గూడా ఏదో కొంతమందితప్ప, ఎక్కువమంది విశాలాంధ్ర నిర్మాణానికి అనుకూలంగా వున్నారని ఢిల్లీలోని పెద్దలకు తెలియచెప్పారు.

ఈ పని ఫజలాలీ సంఘం అన్నట్టు 1961 సంవత్సరంలో గాక ఈలోపలనే అంటే ఇప్పుడే జరిగిపోవడం ఉచితం అని గూడా అధిక సంఖ్యాకులు భావిస్తున్నట్టు తెలిసివచ్చి, అట్లా చేయడమే సబబే మోనని భావం గూడా కలిగినట్లు తెలుస్తున్నది.

పథకరచయిత ముఖ్య మంత్రులలో కొంతమంది ఢిల్లీలోని పెద్దలతో సమావేశాల నిమిత్తం ఆగిపోనున్నారు. అలాటివారిలో హైదరాబాదు ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు కొకరు. వీరు యివాళ సాయంత్రం ప్రధానమంత్రిని కలుసుకున్నప్పుడు ఈ విశాలాంధ్ర విషయము, తెలంగాణా (హైదరాబాదు) భవిష్యత్తు విషయం చర్చకు వచ్చినట్లు తెలుస్తున్నది. శ్రీ శ్రీ రామకృష్ణారావు పండిత పంత్‌ను కలుసుకున్నారు.

పునరాలోచిస్తే పునర్విచారణ

ఇక అన్ని సమస్యలలోకీ జటిలమైనదిగా బొంబాయి వ్యవహారం రూపొందుతోంది. ఇది భారతప్రభుత్వానికి పెద్దసమస్యగా తయారైనది. ఫజ

(4 వ పేజీ చూడుడు)

కొత్తరాష్ట్రాల ఏర్పాటులో ఐకమత్యం అవసరం

అభివృద్ధి కార్యక్రమాలకు అవరోధం కలగరాదని హితవు

డేరాడూన్, అక్టోబరు 23 కొత్త రాష్ట్రాలను ఏర్పరచడం కొంటున్న ఈ సమయంలో ఐకమత్యానికి, జీవితాభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యం నివ్వాలని ఉపరాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు.

"మనం పార్టీలాలంటే ఐకమత్యమే కరణ్యం కనుక సమస్త విభేదాలనూ విస్మరించాలి" అని ఆయన అన్నారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా బొంబాయిలో మాట్లాడుతూ ఫజలాలీ సంఘ నివేదికను అనుసరించి జరపటంవల్ల దేశంలో శాంతియుత వాతావరణానికి భంగం కలిగితే రెండవ పంచవర్ష ప్రణాళిక జయప్రదంగా జరగటానికి ఆటంక మేర్పడుతుందన్నారు. పునర్వ్యవస్థీకరణ సాధారణ పరిస్థితులలో జరిగిపోతే, ప్రణాళికను సఫల సర్దుబాట్లతో పూర్తి కాటాయింపులతో అమలు జరుపుకోవచ్చునన్నారు.

రీవాలో దహనాలు

వింధ్య ప్రదేశ్‌ను కొత్త మధ్యప్రదేశ్‌లో చేర్చాలని ఫజలాలీ సంఘం చేసిన సూచనకు విరసవగా రీవాలో జరిగిన బహిరంగసభలో ఆ సంఘ నివేదిక ప్రతిని తగలబెట్టారు.

ఈ సభ ఇటీవల ఏర్పడిన పర్వత సమస్యలపం అధ్యక్షతన జరిగింది. పండిత బ్రజేంద్రనాథ శాస్త్రి అధ్యక్షుడు దహనాలు తమ రాష్ట్రంలోని పార్టీలన్నీ కూడా తమ రాష్ట్రం ఇట్లాగే వుండాలని వాంఛిస్తున్నాయని ఆయన అన్నారు. ప్రజాసోషలిస్టుపార్టీ ప్రముఖుడు శ్రీ కే పి తివారి తమ రాష్ట్రాన్ని ఉత్తర ప్రదేశ్‌లో చేర్చటానికి జరిగే ప్రయత్నాలను ప్రతిఘటిస్తామన్నారు.

విలీన ప్రతిపాదనకు అసమ్మతి సూచనగా రీవాలో హర్తాళ్ జరిగింది.

కన్నడులు రాళ్లు రువ్వారు

దక్షిణ కన్నడ జిల్లాలోని కాసరగోడ్ తాలూకాను కేరళలో చేర్చాలని ఫజలాలీ సంఘం చేసిన సూచనను సమర్థించటానికి కాసరగోడులో కేరళులు ఒక సభ జరపగా అందుకు వ్యతిరేకులైన కన్నడులు రాళ్ళు రువ్వారట దానిపై పోలీసులు ముగ్గురిని అరెస్టు చేశారు.

కాసరగోడును కర్ణాటకంలో నే వుంచాలని కోరేటందుకు ఏర్పడిన అఖిలపక్ష సంఘం అధ్యక్షుడు శ్రీ ఉమేశరావు ఈ సంఘటనకు అసమ్మతిగా మూడు రోజులు నిరాహారం వుండటానికి నిశ్చయించి, ఉపవాసం ప్రారంభించారట.

హైదరాబాదు కాంగ్రెసు అసంపూర్ణ తీర్మానం

విభజనకు హర్షిస్తూ భవిష్యత్తుపై నానుడు

హైదరాబాద్, అక్టోబరు 23 హైదరాబాద్‌ను విభజించాలని ఫజలాలీ సంఘం సిఫార్సు చేసినందుకు హర్షిస్తూ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం తీర్మానించారు. విచ్ఛిత్తి తరువాత తెలుగు మరాఠీ కన్నడ ప్రాంతాలను ఏం చెయ్యాలన్న విషయమై మాత్రం అభిప్రాయం వెలిబుచ్చలేదు. మూడు ప్రాంతాల ప్రదేశ్ కాంగ్రెసు సభ్యుల భావాలూ, జిల్లా కాంగ్రెసు సంఘాల అభిప్రాయాలూ తెలుసుకొని ఆపైన వాటిని ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుల కాంగ్రెసు కార్యవర్గ సమావేశాలలో నివేదించవలచారు.

ప్రదేశ్ కాంగ్రెసు సభ్యులలో తెలుగు మరాఠీ, కన్నడ ప్రాంతాల వారు ఈనెల 30, 31 వ తేదీలలో విడివిడిగా సమావేశంఅయి చర్చలు జరుపుతారు.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు వివరణ

ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కే పి వరకింగరావు కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతూ విచ్ఛిత్తి అనంతరం, మరాట్వాడా సంయుక్త మహారాష్ట్రలోనూ, కర్ణాటక ప్రాంతం కర్ణాటకరాష్ట్రంలోనూ చేరాలని ఆయా ప్రాంతాల ప్రతినిధులు ఏకగ్రీవంగా కోరుతున్నారని అన్నారు.

తెలంగాణా కాంగ్రెసు సభ్యులలో చాలమంది ప్రత్యేక తెలంగాణా కోరుతున్నారని ఆయన అన్నారు. ఈసమస్య ఇంకా తేలనందువల్ల మరొకవారి అభిప్రాయాలు తెలుపడానికి వీలుందన్నారు. ఇటువంటి పెద్ద సమస్యలపై అభిప్రాయ భేదాలుండటం సహజమే నని కూడా ఆయన అన్నారు.

ఈసమస్యను విస్పష్టీకరంగా ప్రశాంతంగా పరిశీలించాలని సభ్యులకు అధ్యక్షుడు విజ్ఞప్తిచేశారు.

ఈనివేదిక విషయంలో ఆందోళనలు చేయవద్దనీ ఇతరపక్షాలు జరిపే ఆందోళనలో పాల్గొనవద్దనీ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గం సభ్యులను ఆదేశించారు.

బాంబే లైఫ్
అస్యూరెన్స్ కంపెనీ లిమిటెడ్
1954 వాల్యుయేషన్‌లో పాలసీ వెయ్యికి ఎక్కువ బోనస్
యావజ్జీవితముకు రు 19
ఎండోమెంటుకు రు 15
1954 లో వ్యాపారము రు. 5 కోట్లకు మించినది

ఆర్. ఎమ్. డి. సి. క్రాస్వర్డ్సు
మేము ఇదివరకు ఆర్ ఎమ్ డి సి శాసనమును అనుసరించి నడిచేయు నడియు కొత్త శాసనము క్రింద క్రాస్వర్డ్సును ప్రచురి దునడియు చేసిన ప్రకటన అరమును వివరించవలసినదిగా చాలామంది ఆర్ ఎమ్ డి సి కాంపిటీటర్ల నుండి రాలా దర్యాప్తులు మాకు చేరియున్నవి.
ఆర్ ఎమ్ డి సి ఒక బ్రహ్మాండమైన సంస్థ ఇది వార్తా పత్రికలను ఇతర పత్రికలను (పీరియాడికల్సు) నూర్చింది ప్రచురించును
మా క్రాస్వర్డు పోటీలలో తగినంత చాతుర్యం విజ్ఞానం, అనుభవం ఇమిడ్చి పరైన ఫలితమునకు (సొల్యూషన్) కు దోహదం చేసేటట్లుగా మేము ఎల్లప్పుడూ నిర్వహిస్తూ ఉన్నాము
క్రాస్వర్డ్సు పోటీల నిర్వహణను ప్రోత్సహించు ఇతర నాగరికతా తేజములోనేగాక భారతదేశములో, మన ప్రస్తుత ప్రభుత్వ విధానము కారణముగా ఇవి అహితవుతో, అంతర్దశతో మూడబడటం జరుగుతోంది చట్టము అమలులోకి వచ్చినది లగాయతు, క్రాస్వర్డు పోటీలను వ్యాపార పరముగా నడపటం విధిగా మానివేయవలెను నిర్వుందము లతో వ్యాపారం నిర్వహించవలసి రావటం ఎవరికైనా అసాధ్యమవుతుంది చట్టము చెల్లదగల నిర్ణయము మరీ కిందటి మనదేశపు ఉన్నత ట్రిబ్యూనల్ ఇండియా సుప్రీమ్‌కోర్టు, వే నిర్ణయించినదే వరకూ, ప్రభుత్వ విరోధితగల పోటీలుగా మేము శాసనమునకు అనుగుణ్యముగా వ్యవహరిస్తాము.
మా ఆర్ ఎమ్ డి సి క్రాస్వర్డ్సును మా వార్తా పత్రికలలోనూ, పీరియాడికల్సులోనూ ప్రచురిస్తూ, ఇంతవరకూ లాగానే మా శక్తి మంతమైనదేకుండా పాయశక్తులా క్రాస్వర్డ్సు రంగములోని మా తెక్కలేని అభిమానులకు సేవచేస్తాము
చట్టము ఇంకా రాష్ట్రపతి ఆమోదమును పొందలేదు చట్టము క్రింద ఇంకా నిబంధనలు తయారుచేయబడలేదు దీనికంతా కొంతకాలం పడుతుంది విజ్ఞులు ఆమోదము అవుచేయమని భారత రాష్ట్రపతికి అనేక విజ్ఞాపనలు చేయబడినవి. క్రాస్వర్డు పోటీలు కొనసాగాలని కోరే మా కాంపిటీటరులనివారు, క్రాస్వర్డు రంగంలోని అనేకమంది పాన్సులో కలిసి, విజ్ఞులు తమ ఆమోదం నిలిపి ఉండాలని భారతరాష్ట్రపతికి వ్రాయాలి
నిజానికి మైసూరుప్రభుత్వం 1955 అక్టోబరు 3 వ తేదీగల 34 నెంబరులో 31, డిసెంబరు 1955 తేదీ వరకూ లైసెన్సు మాకు మంజూరు చేసియున్నారు
అందువల్ల మా పోటీదారులు వారి ఎంజీలుకు పంపుతూ, ఇదివరకూ లాగానే మా పోటీలో పాలొనవచ్చు ఆర్ ఎమ్ డి సి ఎల్లప్పుడు చేస్తున్నట్లు అన్ని విధాలా మా పోటీదారులకు తృప్తివరదగలమని హామీ మరొక మారు ఇవ్వవలసిలేదు
గమనించండి, ఆర్ ఎమ్ డి సి. మీకు ఇంకా సేవచేయుటకు ఉన్నది.
ఆర్. ఎమ్. డి. సి (మైసూర్), లిమిటెడ్.

"జగతి"
సమస్త బంగారు నగల
అక్టోబరు ఆఖరు వారంలో వస్తుంది
కాపీ అడు అడాలు నగల నందారు 4/
ప్రీపెయిడ్ విజయాలకు:
49 మూలకాళ్ వీధి, మద్రాసు-7

అప్పులు! బాకీలు తనిఖాలు లేకుండా వ్యవస్థమీద రూ. 1 000/ వరకు ఇవ్వబడును అవసరాలు ఇప్పటికీ ఋణం పొందియున్నారు. Bombay Mercantile Co Bombay-23

భారత ప్రభుత్వము
ఆహార, వ్యవసాయ శాఖ
పేలం నోటీసు నెం 1.
నెం 68885/55/P-1 (1)
కాచ్చిన్, మటంచేరి కాంట్రాక్టు స్టోరేజిలో నిల్వ ఉన్న 8000 టన్నుల బర్మా ఉప్పుడు బియ్యము, 4000 టన్నుల పాలిష్డ్ కోడి ఉప్పుడు బియ్యము కలిపి దాదాపు 12 000 టన్నుల బియ్యము RAF పెద్దు కాలింగ్‌డన్ బిల్డింగ్, కాచ్చిన్, పద్మ రీజనల్ డైరెక్టర్ (ఆహారం) భారత ప్రభుత్వము, మద్రాసు, వారిచే పేలములో 8-11-55 & 4 11-55 తేదీన అమ్మబడును పేలం షరతులు, నిబంధనలు రీజనల్ డైరెక్టర్ (ఆహారం) భారత ప్రభుత్వము, మద్రాసు, వారి మండి దరఖాస్తుచేసి పొందవలెను అంగీకరించబడిన పేలం పాటదారులు పాట చివర ప్రకటించబడిన మొత్తం పరుసు విలువ మీద 10% డిపాజిట్ చేయవలెను
AC-502 (86)

స్కూల్ కాలెండర్లు, మద్రాసు
బావ నెం 5246/55
కాపీ 1- మోడ్ బి అజయ్ రాజ్ మూడు, ప్రతిదిని ఎమ్ పి హిస్టరీ ప్రకటనలు: బావరాల ప్రహ్మానంద రావు, 2 జస్టిస్ వెంకటనాంధారావు 3 కె రామారావు, ఇందరు, కృష్ణాజిల్లా
ఒక హెండీ కాలు కు రావలసిన రు. 845/ అను కేటాదిన పైదాన దీన్ పట్టిమందు విశారణ జరుగు 1 11 55 న రాయిదా చేయబడింది ప్రతి పాదులకు తెలియజేయడ పైనది కి పదరావు, కాదిపరవు అడ్వకేట

పాతకొత్తల కలయికలో హింస ఉండరాదని వినోబాజీ ప్రబోధం

పీఠమువిక్కట్టం, అక్టోబరు 26: సుప్రసిద్ధ ప్రాచీనమైన అధ్యాత్మిక జాగరికతకలవారి, పర్తమూడకొలంలో సుమారు అయిదు శతాబ్దాల క్రితం ప్రారంభాన్ని చూస్తున్నాము ఈ పాతకొత్తలను సంపూర్ణ తప్పదు. వారిని తప్పించవలసిన అవసరంకూడా లేదు అయితే తేయవలసిందేమిటంటే ఈ రెండింటిని మేలుకలయికను సాధించటం, ఆ రీత్యా ఉత్తమమయిన మానవసమాజాన్ని సృష్టించటం అని ఆచార్యవినోబాభావే అన్నారు

నేడు ప్రపంచాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించటానికి యుద్ధంమార్గం కాకపోవటం ఏకమత్య సమాత్వం, అహింసపద్ధతిలో ఈ సమస్యలను పరిష్కరించుకోవటం స్వాతంత్ర్యం పొందాక తూర్పులోని మనం హింసామార్గం అవలంబించటమూ అహింసామార్గమా అన్నది తేల్చుకోవలసిన కాలం కలిగింది కొందరికి ఎంతకాలమైనట్లయితే రష్యా అడుగుజాడలలోనో, లేక అమెరికా అడుగుజాడలలోనో నడవవలసివస్తుంది ఆ మార్గాలు సరిగ్గా అవి కాకపోతే ఆదేశాల తుపాకులకు ఆహారం సమకూర్చినవారమేఅవుతాము అట్లా కాక మనం ప్రపంచశాంతికి ప్రాధాన్యమివ్వదలిస్తే మన పనులు జరగవలసిన తీరులో ఎక్కడా కూడా హింసకు తావులేకుండా చేసుకోవాలి ఆ ప్రకారం చేస్తేనే మన పైకి ప్రతిపత్తి పెరుగుతుంది దానితో ప్రపంచం కూడా శాంతికి మొగ్గగలదు

ప్రస్తుతం అంతర్జాతీయ వ్యవహారాలలో మన ప్రధాని మూటకు విలువ ఇస్తున్నారంటే మనకు మేధ పేన పుట్టినదని గాని మనం బలవంతులమని గాని కాదు ఆయనకూడా బాపూ 86 కోట్ల భారతీయుల పుర్నాయకుడనే

కులాలు, ఆర్థిక వ్యత్యాసాలు

దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు కులతత్వం, ఆర్థిక వ్యత్యాసాలున్నూ ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు దేశిని తొలగించటానికి ప్రయత్నించాలి శాంతియుతంగా బారీపని చేయలేకపోతే ఇతర విధాల కొనవలసి వస్తాయి. వర్గిత పోర్చ ఈ గుణాలకు మనం పోర్చుకోవాలి త్వరితంగా ముందడుగు వేయాలి దేశం ఈ యాత్ర చేస్తున్నది అక్కడొక మొక్కా ఇక్కడొక పైకొక్కా భూమిని పనులు చేయటానికి కాదు దేశం దన్నిపున్న భారతజాగరకతిలోని మహాశక్తులను బయటపెట్టి మానవశక్తిని ఈవాడు కలవర పడుతున్న సాంఘికార్థిక సమస్యల పరిష్కారానికి జాతిని వినియోగించటానికి. అనిఆయన అన్నారు

రోం, అక్టోబరు 28, ఇటలీ అధ్యక్షుని అమెరికాకు వచ్చి పోవలసిందిగా త్రిడ్ రెక్ అహ్వానించినట్లు తెలుస్తున్నది.

స్థాపితము 1920 సంవత్సరం
సమస్త చర్మ వ్యాధులకు, తెలుపు మచ్చలు వగైరాలకు చికిత్సా నిపుణులు
శ్రేష్ఠులు, సలహా ఉచితము.
రెడ్డి & కో, (రిజిస్టర్డు)
గోపాలపురం తూర్పు గోదావరి జిల్లా
(రయా) కణుపు

యేసు-శేసు లోకమకు నకు తెలుగైయున్నాను
నన్ను నెంబడించువా కటిడు చీకటిలోనడువక జీవపు వెలుగుగల కాపై యుండునని చెప్పెను
యేసును నెంబడించుట యనగా మీమీటో ఈ దినమున అడ్రెసుకు వ్రాయుడు
2 జీవిత్‌ప్రకాశ్ బిడి, రామాయపట్టణము, నెల్లూరుజిల్లా

అత్యుత్తమమైన పరిమళము
మైసూరు చందన నూనె నాణ్యతలో ప్రపంచపు ప్రమాణం కలిగిన నూనెగా సర్వత్రా అంగీకరింపబడినది
లేబిలుమీద మైసూరు గవర్నమెంటు ముద్ర గల ఒరిజినల్ కంటెయినర్లు మాత్రమే కొనాలి,
తిరిగాపండి.
మైసూరు గవర్నమెంటు చందన నూనె
అసలైన చందన నూనె
కర్నీరకం నూనెను వాడవద్దు
గవర్నమెంటు శాండల్ వుడ్ ఆయిల్ ఫ్యాక్టరీ
మైసూరు.

రాష్ట్ర వార్తలు

తణుకు

ఇక్కడ 80 మంది పట్టణ ప్రజా పోషకులు సభ్యులు గా సమావేశం ఏర్పాటు చేశారు ప్రజాపోషకులు పార్టీతో తెగతెంపులు చేసుకోవాలని వారు తోహియా నాయకత్వంతో ఏర్పడుతున్న పోషకులు పార్టీలో చేరాలని నిర్ణయిస్తూ తీర్మానించారు జిల్లా పోషకులు పథకు పి వి జి రాజా గారిని ఆహ్వాని చాలని నిర్ణయించారు సుందరపు కామేశ్వరరావుగారు సమావేశ కర్తగా 13 మంది సభ్యులతో పటాన పోషకుల సంఘం ఏర్పాటు చేశారు

తాడికొండ

ఐ యన్ టి యు ఉద్యోగులు 17 వ తేదీన సమావేశమై ఒక క్లబ్బు స్థాపించాలని నిశ్చయించారు దీనికి ఈ క్రింది వారిని కార్య నిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకొన్నారు అధ్యక్షులు జనాబ్ షరీఫ్ ఖాన్, కార్యదర్శి, శ్రీ పై వి సుబ్రహ్మణ్యం సాంకేతికాల శ్రీ కె యస్ ఆర్ కృష్ణయ్య, శ్రీ వి గోపాలరావు, శ్రీ కాశాలు శ్రీ కులంగ సుబ్రహ్మణ్యం సాహిత్యకాళ

కాకినాడ

ప్రభుత్వ కళాశాల ఆంధ్ర పూర్వ ఛాత్ర సంఘ ప్రారంభోత్సవం ఈ వి రాఘవాచార్యగారి అధ్యక్షతన జరిగింది సంఘపక్ కాళుపాచార్యగారు ప్రారంభోత్సవం జరుపుతూ తెలుగులో రామాయణాని కంటా పరిమాణ అనువాదాలు కావేదని అన్నారు కార్యదర్శి కాళుల సూర్యనారాయణ మూర్తి గారు వందనా అర్పించారు

బాపట్ల

అన్నపరపు వారి పాలిశోన్నత పాఠశాలలో కంఠంపాటి రామశాస్త్రిగారి అధ్యక్షతన హిందీ ప్రేమికుండలి ప్రథమ వార్షికోత్సవం జరిగింది సింగరాజు నాగభూషణరావుగారు సభ ప్రారంభించారు కార్యదర్శి జొమ్మి పెట్టి వీరాంజనేయులు గారు గత సంవత్సరం నివేదిక సమర్పించారు. కి పెద్ద, రంగారావు, పి ఉమాకాంతం, వి. రాధాకృష్ణమూర్తి, కుమారి పాలపర్తి భానుమతిగారు ప్రసంగించారు కుంటి విద్యార్థులు "పాకక రాజా ప్రజాతంత్రం" అనే నాటకం ప్రదర్శించారు.

ఖమ్మంమెట్లు

జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు, కొలిపాక వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో కొండా వెంకటరంగారెడ్డిగారు ప్రసంగించారు కాంగ్రెసు కార్యకర్తలు నిర్మాణ కార్యక్రమంలో అత్యుత్సాహంతో పాల్గొనాలనీ, భూదానయజ్ఞం భారతదేశపు సమాజం మొదలైనవాటికి ఇతోధికంగా పాటుపడాలనీ హెచ్చరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సమకూరుస్తున్న సౌకర్యాలను వివరించారు కార్యదర్శి శ్రీ హీరాలాల్ మేదగ వందనాలర్పించారు

తిరుపతి

శ్రీవారిక ధర్మప్రచారమండలి ఆధ్వర్యాన శంకరమఠంలో జగద్గురు చంద్రశేఖర భారతీంద్ర స్వామివారి అర్ధశతాబ్ది జరిగింది సమావేశానికి జి పి ఏకరాఘవశర్మగారు అధ్యక్షత వహించారు జి వి సుబ్రహ్మణ్యం శాస్త్రి గారు స్వామివారి గురించి ప్రసంగించారు అనంతరం అధ్యక్షులు స్వామివారి మీద రచించిన శ్లోకాలు చదివారు వి ఎన్ వెంకటనారాయణ గారు వందనాలర్పించారు

తుమ్మపూడి

కి. యస్ పి ప్రముఖకార్యకర్తలు సూర్యరావు పాంజిపర రావుగారి ఆకస్మిక మృతికి సంతాప సూచకంగా సభజరిపారు, సాయంకాలం పిరి పటం ఊరేగించారు ప్రజలకేకల మీ ఊరేగింపులో పాల్గొన్నారు మరు నాడు పార్టీ కార్యాలయంలో అకస్మిదు బుద్రభక్తి దళంవారు బుద్రభక్తి చెప్పారు

తాడేపల్లిగూడెం

తమాశిల్ దాసు అపార వ్యవసాయ సంఘం దళము జాతీయోత్సవానికి అధ్యక్షుడు వహించారు. పురజనులు అలవలు పురీ సమావేశానికి హాజరైనారు పిమ్మట తమాశిల్ దాసు ఇటీవల విపరీతంగా వర్షాలు పడటం వల్ల మునిగిపోయిన పంటభూములను సందర్శించారు.

పడాల

కామేశ్వరపట్టి వెంకటనరసయ్య గారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అస్పృశ్యతానివారణకు అక్షరాస్యత మొదలగు సర్వలన్నీ తీసుకోవాలనీ ప్రజలందరు సహాయం చెయ్యాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు

అస్పృశ్యతా నివారణకు 16 గురు సభ్యులతో ఒక ప్రత్యేక సంఘం యేర్పాటు చేశారు ఈ సంఘానికి పి శేషగిరిరావుగారిని అధ్యక్షులు ఉన్నారు, కామేశ్వరపట్టి బుచ్చయ్యగారిని ఉపాధ్యక్షులుగానూ, పరిపూట పి రామ్మయ్య గారిని, గుంటి రామకృష్ణ వందనం గారిని కార్యదర్శిగానూ, సహాయ కార్యదర్శిగానూ ఎన్నుకున్నారు

జామ్ జామ్ ఇన్హేలర్ అందరకును అందుకు జామ్ అయిల్ & కేర్ ZAMA INHALER

ఒంగోలు టేబిల్ టెన్నిస్ టీం యర్ సింగిల్స్‌లో ఛాంపియన్‌గా వచ్చిన యు. ఆర్ కె మూర్తిగారు

క్రీడారంగం

ఒంగోలు టేబుల్ టెన్నిస్

సింగిల్సులో ఎ. ఆర్. కె మూర్తి గెలుపు

ఒంగోలు, అక్టోబర్ 22: ఇక్కడ జరిగిన ఒకటవ టేబుల్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో 12 రోజులసింగిల్స్ ఛాంపియన్ షిప్‌ని అత్యోట రాధాకృష్ణమూర్తి పాధించాడు తొమ్మిదవ సెట్‌లో కె సూర్యనారాయణరావును ఓడించాడు (21 16 21 14 21 16) రాధాకృష్ణమూర్తి ఎత్తుగా 'స్పిన్నర్' లను కొట్టటంలో మంచి నేర్పు చూపించాడు

డబుల్స్ సెమీఫైనల్స్‌లో పి ఎస్ ఆర్ అంజనేయులు, జి ప్రసాద్ (గుంటూరు) బి కె సూర్యనారాయణరావు ఆర్ వి అప్పారావు (కాకినాడ) లను ఓడించారు (21-6 21 15 21 18) ఆంజనేయులు మంచి ధాటిగా బాల్ హాండ్ స్ట్రోక్‌లతో ఆటజాగించాడు

నాన్ మెడిలిస్ట్స్ సింగిల్స్ ఫైనల్స్‌లో కె భాస్కర్ పి తిలక్ (కడప) ని ఓడించాడు (21 7, 21-18 21 17)

సెమీఫైనల్స్ సూర్యనారాయణరావు కె భాస్కర్ పి (18 21, 21 15 21-16 21 19) ఎ రాధాకృష్ణమూర్తి ఆర్ కె వి కనుగుణ్రాజ్‌ని 21-18 16-21, 21 18, 21-14) ఓడించారు

తూర్పుటీంలు పి వి ఎస్ రీడింగ్ రూం అధ్యక్షుడు డా॥ జి రాఘవాచారి బహుమతిగల పథకం అధ్యక్షుడు వహించి బహుమతులు పంచిపెట్టారు

ప్రముఖ చతురంగ ఆటగాడు పి తిలక్ పోటీదార్ల తరపున నిర్వాహకులకు అభినందించారు (ఎస్వి)

కడపజిల్లా బస్సు లారీ యజమానుల సంఘం

కడప అక్టోబరు 20 ఈ జిల్లాలోని బస్సులు, లారీల యజమానులు కార రవాణా సంఘం అని ఒక కొత్త సంస్థను ఏర్పాటుచేసుకొన్నారు. జిల్లా జడ్జి శ్రీ ఎస్ నారాయణరావు సంఘాన్ని ప్రారంభిస్తూ అందరూ ఐకమత్యంతో వుండి, న్యాయమైన ఇబ్బందులను సంఘంద్వారా తొలగించుకోవలసిందని హితోపదేశంచేశారు

ఆంధ్ర గవర్నరు ఇక్కడికి వచ్చినప్పుడు వారికి ఒక మహజరు సమర్పించటానికి, డిపెంజులలో రాయలసీమలోని బస్సు లారీ యజమానుల మహాసభ జరపటానికి తీర్మానించారు

శ్రీ వి ఆర్ సర్వా నారాయణ అధ్యక్షుడుగ శ్రీ వి ఆర్ గోపాలకృష్ణ కార్యదర్శిగా కార్యవర్గం ఎన్నుకోబడింది

భూదానోద్యమంలో కాంగ్రెసువారి బాధ్యత

విజయవనరం అక్టోబరు 20 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘము నియమించిన భూదాన సహాయక సమితి సమావేశానికి త్రియుతులు మండలి వెంకటకృష్ణారావు, మిన్నుల సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు శ్రీరామచంద్రుడు పి కే కే ఎడాయి కార్యదర్శి శ్రీ పెమ్మరాజు వెంకట్రావుగార్లు హాజరైనారు

విశాఖజిల్లా యాత్ర జయప్రదము చేయటానికి తీసుకోవలసిన చర్యలను చర్చించి శ్రీ పొన్నాడ శ్రీరామచంద్రుడు విశాఖజిల్లా యాత్ర వెంట ప్రదేశ్ కాంగ్రెసు ప్రతినిధిగా వుండాలని నిర్ణయించారు

ఆయా జిల్లాలలో కార్యక్రమంనడపటానికి విశాఖజిల్లా వెంట జిల్లా కాంగ్రెసు తరపున బాధ్యతగల ఒక కాంగ్రెసు కార్యకర్తను ప్రతినిధిగా నియమించవలసిందిగా జిల్లా కాంగ్రెసు సంఘాలను కోరుతూ కాంగ్రెసు సభ్యులందరు భూదాన యజ్ఞము మీద ముఖ్య కార్యక్రమంగా దృష్టిపెట్టి విశాఖజిల్లా యాత్రను జయప్రదం చేయటానికి తోడ్పడాలని, ప్రతి కాంగ్రెసు కార్యకర్త 50 ఎకరాలకు తక్కువ పకాకుండా భూదాన పత్రాలు సేకరించాలని విజ్ఞప్తి చేశారు

ఆంధ్ర విద్యాపీఠం అంతా భూదాన యజ్ఞము ప్రాముఖ్యతను గురించి ప్రచారము చేసి విశాఖజిల్లా యాత్ర సఫలము చేయవలసిందిగా కోరుతూ తీర్మానించారు.

భారతదేశంలో బ్రిటిష్ పెట్టుబడి

రక్షణ అవసరమని లార్డ్ హెహాం భావం

న్యూఢిల్లీ, అక్టోబరు 26 గ్రాత్ పరిశ్రమలలో బ్రిటిష్ పెట్టుబడి ప్రోత్సహించడం ద్వారా, భారతదేశ పురోభివృద్ధికి జరిగే కృషిలో కామన్వెల్త్ అవసరం కలదు బ్రిటన్ కోరుకుంటోందని కామన్వెల్త్ సంబంధాల మంత్రి లార్డ్ హెహాం రేడియో సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు

"బ్రిటిష్ పెట్టుబడి భారతదేశానికి అవసరమయ్యే సమయంలో అందుకు దక్కని అవకాశాలు కల్పిస్తే తప్పక లభించగలదనే భావిస్తున్నాను మీ దేశం పురోగమించే అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనే అవకాశం లభించడం మాకు గర్వకారణం కాగలదు అని వివరించారు

ప్రపంచ వ్యవహారాలలో భారత సమితి అన్యాక్రాంత యీ సమావేశం జరిగింది శ్రీ న్యాయదయాళ్ సంస్థా అధ్యక్షుడు వహించారు శ్రీ హెహాం మాటాడుతూ "ప్రధాని శ్రీ నెహ్రూ ప్రతిపాదిస్తున్న పంచశీల సిద్ధాంతానికి కామన్వెల్త్ దేశాలన్నీ మద్దతు చేయగలవన్న విషయమై నా నమ్మకం అంతే కంటే లేదు బ్రిటన్, భారతదేశాలు, తదితర కామన్వెల్త్ దేశాల విధేయాలు విధానాల లక్ష్యాలు పరస్పరం పోలివున్నవి ప్రపంచ వ్యవహారాలలో భారతదేశం పలుకుబడిని బ్రిటన్ కోరుకుంటే ఎక్కువగా పూర్తించేది మరొక్కటే ఉద్రిక్తతల పడలింపుకు శ్రీ నెహ్రూ చేస్తున్న ప్రయత్నాలకు బలపరిచేది, బాటికి రగిన విజయ ఇచ్చేది బ్రిటన్ కోరుకుంటోంది"

"ఈ తరహ అట్లాంటిక్ వ్యవస్థ కేవలం ఆత్మరక్షణకే దీనిని గురించి అన్యథా భావించవలసిన్నదేదు కుట్రను యూరప్‌లో మాకు కలిగిన అనుభవాల దృష్ట్యా యూరప్ వ్యవస్థ ఏర్పడకుండా వారిని కచ్చింది దురాక్రమణదారులు మా సమన్యాయాన్ని పైభరిని అరం చేసుకోవలసియారు నిర్మాణాత్మక శాంతి స్థాపనకు కృషి చేయడమే బ్రిటిష్ విదేశాంగ విధానలక్ష్యం ఈ వ్యవస్థ ఏర్పాటుతో యుద్ధప్రమాదం ఎక్కువైందని కొందరు అనుకోన్నారు కాని అంతర్జాతీయ వ్యవహారాలలో ఉద్రిక్తతల పడలింపు గమనార్హం తక్కువ కామన్వెల్త్ దేశాలతోపాటు బ్రిటన్, భారతదేశాలు శాంతిస్థాపనకు కృషి చేయగలవు సమిష్టి ప్రయోజనాలకు తోడుదమిచ్చే యీ కామన్వెల్త్ బంధం అదర్శ ప్రాయం కాగలదు"

"పారిశ్రామిక అవసరాలకు అణుశక్తి వినియోగం చందర్భాలలో పాంకేతిక పరిజ్ఞానం గురించి కామన్వెల్త్ దేశాలకు బ్రిటన్ సహాయపడుతుంది" అన్నారు.

సూడాన్ స్వయం నిర్ణయ సమస్య

ఈజిప్టు చర్యకు బ్రిటన్ వ్యధ

లండన్ అక్టోబరు 28: సూడాన్ స్వయం నిర్ణయ వ్యవహారం పరిశీలనకు కాని స్వయంగా కొన్ని దేశాలకు తమకున్న ఆహ్వానాలు పంపడం బ్రిటన్‌కు రుచిస్తున్నట్లు కన్పించడం లేదు ఈ ఆహ్వానాలను ఇట్లా తమతో సంప్రదించకుండా ఎలా పంపింది తెలపవలసిందిగా బ్రిటన్ తాఖీదును కోరుతుందట.

ముఖ్యమంత్రి కార్యక్రమం

కర్నూలు, అక్టోబరు 26 ఆంధ్ర ముఖ్యమంత్రి అక్టోబరు 28 తేదీ కర్నూలులో బయలుదేరి ఆ మర్నాటి ఉదయానికి హైదరాబాద్ చేరుకుంటారు హైదరాబాదు మంత్రులతో కలిసి జాగాన్ పూగర్ ప్రాంతానికి ప్రదేశానికి వెళ్ళి ఆ పాయంత్రం జరిగే జాగారావు సాగర్ నిర్వహణ సంఘ సమావేశంలో పాల్గొంటారు

30 వ తేదీన నూజివీడు సంపర్కించిన తరవాత ఆ రాత్రికి గుంటూరు చేరుకుంటారు 31 వ తేదీ కొంగరాయకొండ చేరుకొంటారు అక్కడి పోర్టు ఉత్పత్తి పాఠశాలకు ప్రారంభోత్సవం జరపుతారు ఆ రోజునే బయలుదేరి నెల్లూరు వెళ్లి మిమ్మట ఇసకపట్నం అస్పత్రి భవనాలకు ప్రారంభోత్సవం జరుపుతారు ఆ పాయంత్రం బుచ్చిరెడ్డి పాలెంలో నీటి వ్యవస్థ పథకం ప్రారంభోత్సవం జరుపుతారు.

మరుసటిరోజు ఉదయం నెల్లూరులో బయలుదేరి, నిడుబరు 1 వ తేదీ ఉదయానికి కైదరాబాద్ చేరుకుంటారు

నిడుబరు 1 2 తేదీలలో మీరు కాకినాడలో విశ్వకాంగ్రెసుకమిటీ సమావేశంలోను, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ సమావేశంలోను పాల్గొంటారు

నిడుబరు 2 వ తేదీని కైదరాబాదులో బయలుదేరి 3 వ తేదీ ఉదయానికి మరలా చేరుకుంటారు. మద్రాసులో 8 రోజులుండి మద్రాసు మంత్రులతో ఆంధ్ర రాష్ట్రం పరిపాలనకు సంబంధించి చర్చలు జరుపుతారు

నవ బరు 6 వ తేదీ సాయంత్రం మరలా గానులో బయలుదేరి 6 వ తేదీ ఉదయానికి తిరిగి కర్నూలు కు చేరుకుంటారు.

ఆకాశవాణి

మంగళవారం అక్టోబరు 26

విజయవాడ

ఉ॥ 6 50 సుప్రభాతం 6 55 ప్రభాత వార్తలు 7 తెలుగు వా 7-15 మద్రాసు (విడిది) 7 30 మద్రాసు వరకు 8 ఆంగ్ల వా

మ॥ 1 (విడిది) 1-30 ఎడిది 1-40 హిందీ వా 1 50 తెలుగు వా 4 గానసుధ (8)

సా॥ 5-30 అంబుజాక్షి శ్రీరామమూర్తి వయొలిన్ 6 సంగీత శిక్షణ 6-15 ప్రాంతీయ వా 6-35 స్థానిక ప్రకటనలు 6-40 గ్రామ॥ కార్యక్రమం పంచవర్ష ప్రణాళిక జరిగినది, జరుగవలసిన కార్యక్రమాలు (ప్రసంగం) 7 తెలుగు వా 7 15 పురాణ కాలక్షేపం 7-30 గానసుధ (8) 7 45 ఆంధ్ర రాష్ట్రాభివృద్ధి (ప్రశ్న 9కలు 7 బృందావనం-(నాటిక) రచన, పెంకట పార్వతీశ కవులు రేడియో అనుసరణ సుధ 8-30 జాతీయ కార్యక్రమం (శ్రీ పి సి రేడ్డి) 8-50 విజయరామ సంగీతం (8) 9 ఆంగ్ల వా 9 15 భజన (8) 9-30 నాట్య బృందం 10 ప్రభాత సమాప్తి

మద్రాసు (ఎ)

ఉ॥ 6 50 సుప్రభాత్ 6-55 కార్యక్రమ వివరణ 7 వాద్యసమ్మేళనం 7-15 భక్తి గీతాలు కర్నాటక-విణ 8 కుమారి రాజ గోపాలన్

మ॥ 12-30 టి ఎస్ నారాయణ రావు-వ యొలిన్ 1-10 (8) 1-40 హిందీ వా 1 50 (8) 2 తమిళ వా 2-10 (విడిది) 4-30 పాశ్చాత్య సంగీతం (8)

సా॥ 5-30 లలితగీతం 6 0 సంగీత పాఠం 6 15 ప్రాంతీయ వా 6-35 శ్యామశాస్త్రి కృతులు 7 0 భక్తి గీతాలు 7 15 తమిళ వా 7-30 బంగ్రా సమ్మేళనం 7-45 తమిళ ప్రసంగం 8 0 కె ఎస్ రామకృష్ణయ్య అయ్యర్ వి పీతారామయ్య వయొలిన్ తంజావూర్ నారాయణస్వామి మృదంగం 8-30 భక్తిగీతాలు 8 50 వయొలిన్ నిలయ విద్వాంసులు 9 15 జి కె రాజాశ్రీనివాస్ వేణువు ఆర్ కె వెంకటరామశాస్త్రి వయొలిన్ ఎస్ వి ఎస్ నారాయణన్ మృదంగం 10-30 ప్రసారసమాప్తి

మద్రాస్ (బి)

ఉ॥ 6 50 (ఎ) వరకే 7 0 తెలుగు వా 7-15 కృతిమణిమాల వి వా శ్రీ ప్రజ్ఞాంధ్ర కృతులు కున్నక్కుడి వెంకటరామ అయ్యర్ 7-30 (ఎ) వరకే 8-0 ఆంగ్ల వార్తలు.

మ॥ 12-0 కార్మికుల కార్యక్రమం 12-30 (ఎ) వరకే 1-0 (బి) 1-30 ఆంగ్ల వా. 1-40 (బి) 1-50 తెలుగు వా 2-0 గోటు వాద్యం 2 15 ఎన్ రాజం బాల్ 4 0 వి దక్షిణామూర్తి 4-30 (ఎ) వరకే

సా॥ 5-30 (ఎ) వరకే 6-0 ఆంగ్ల వా 6 15 ప్రాంతీయ వా 6- 5 లలితగీతం 6-30 గ్రామ కార్యక్రమం 7-0 తెలుగు వా 7-15 పురాణ కాలక్షేపం 7 30 (ఎ) వరకే 7 45 విజయ వా వి వరకే 8-0 బృందావనం (సంగీతరూపకం) విజయవాడ నుండి రేడియో 8-30 కె ఎస్ రామకృష్ణయ్య అయ్యర్ వి పీతారామయ్య-వయొలిన్ తంజావూర్ నారాయణస్వామి మృదంగం 9 ఆంగ్ల వా 9 15 మద్రాసులో ఈ వారం విశేషాలు (ఆం) 9-30 సంగీతోత్సవం చిదంబరం (రూపకం) తిరుచి నుండి రేడియో 10-30 ప్రసారసమాప్తి

హైదరాబాద్

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 7 తెలుగు వా 7-15 ఉప్పలపాటి అంగయ్య 7-45 రాజు తుంగోరీజయశ్రీ (బృందగానం) 8 ఆంగ్ల వా 8-15 హిందీ వా 8-30 కె హెచ్ భీమశంకరరావు

మ॥ 12-30 గీత మాలా (8) 12-50 మరాఠీ వా 1 తుజరాతీ (8) 1-10 గానసుధ (8) 1-50 తెలుగు వా

సా॥ 5-30 కె హెచ్ భీమశంకరరావు 6 కన్నడము కార్యక్రమం 6-30 హైదరాబాద్ లో శ్రీకారంకం (ఆంగ్లము సమీక్ష) ఆర్ ఎ కె మెర్చంట్ 6-40 వానిక ప్రకటనలు 6 45 గ్రామసీమ ఉపనిషత్ కథ - మాండూక్యోపనిషత్ (వ్యాఖ్యానము 6 క్రమ) కె కే రామయ్య 7 తెలుగు వా 7 15 గ్రామసీమ పెట్టి వ్యవసాయము (ప్రసంగం) ప్రగతి విశేష సమాజ విశేష జాతీయాభివృద్ధి ప్రణాళిక ప్రాంతాలలో మొదటి జిల్లా 7 45 కన్నడ వా 8 బృందావనం (సంగీత రూపకం) 8 30 ఫిల్మ్ పరి 8-50 రాజ్ విజయ్ కి గాథా (బృందగానం) 9 ఆంగ్ల వా 9-15 ఉర్దూ వా 9 30 విజయవేళలు (సంగీత రూపకం)-హిందీ 10 ఉప్పలపాటి అంగయ్య

* * *

గురువారం అక్టోబరు 27

విజయవాడ

ఉ॥ 6 50 సుప్రభాతం 6 55 ప్రభాత విశేషాలు 7 తెలుగు వా 7 15 (బి) పరి 7 30 సు వా పరి 8 ఆంగ్ల వా

మ॥ 12 30 మ॥ పాఠశాల చిన్న కథలు - కొలిపాడ ((ప్రసంగం) 1 (బి) పరి 1 30 (ఎ) పరి 1-40 హిందీ వా 1 50 తెలుగు వా 2 (బి) పరి 2-15 ఉ॥ పాఠశాల 4 ప్రా॥ పాఠశాల.

సా॥ 5 30 కంఠంపాటి అక్కాజీ రావు - వీణ 6 సంగీత శిక్షణ 6-15 ప్రా తీయ వా 6-25 వానిక ప్రకటనలు 6 30 (గ్రామ॥ కార్యక్రమం 7 తెలుగు వా 7 15 గీతావళి ఎం కొమ్రి 7-30 [illegible]

పాలకొల్లు (బి) 1-50 తెలుగు వా

సా॥ 5-30 ప్రభావతీ మ్యూజిక్ 6 లలితాయన్న - క్లారినెట్ 6-15 భజన్ 6 30 వీణపు (బి) 6-40 వానిక ప్రకటనలు 6-45 గ్రామసీమ-పాటపద గీతాలు 7 తెలుగు వా 7 15 (గ్రామసీమ నిజాం పూర్ లో పొంగిపొర్లి వృద్ధి (పూర్వకం) 7 45 కన్నడ వా 8 (ప్రస్తుత విశేషం (ఉర్దూ సమీక్ష) జనక ప్రసాద్ 8-15 గీత్, భజన్ 8-30 ప్రసార సమాప్తి 9 ఆంగ్ల వా 9 15 ఉర్దూ వా 9-30 కె ఆర్ శెల్లం వర్ప్రకృతి 10 జయదేవ గీత గోవిందం గానము 10-30 ప్రసార సమాప్తి

పేద రాసు ధరలు

మద్రాసు, అక్టోబరు 24:

బంగారు నెంకి చేతి ముత్యాన్నం 1 గంటకు సరకు 1-8 ఎడ్వర్డు బొమ్మ రేల్సుటాప్పుతో పవర్ రు. 60-12 0
పెలాబంగారం తులం రు. 95-14-0
మూడు బంగారు రు. 98-0-0
పిచుకంటి తులం1000 కాకి రు. 170-12-0
చిల్లర ధర రు. 1-12-6

మేడిపళ్ళు

(రేటు పాలు 1-8 ఎడ్వర్డు బొమ్మ రేల్సు పెంపిన్ రేల్సుటాప్పుతో పవర్) రు. 102 నుండి 105-0-0
వేరుశెనగపప్పు ఎస్పు పెల్లర్ మీద 8% 500పా) రాకీల్లరధర రు. 206-8-0
197 కొలాయపప్పు (97½ పాపులు అంబుపప్పు రు. 26-8-0
ఎం ఎస్. ప్రాంతీ పప్పు 26-12 0
రాజా రు. 26-4-0

ఆముదం

తిరుపతిలో (500 పా) రు. 170-8-0

పంచదార

(బిడిక్ పుగడ (8 క్యాప్స్) 86-8-0
పైకాక (800క్యాప్స్) 85-8-0-85-8-0
పాపుర్లపాలు (8 క్యాప్స్) 85-8-0-85-8-0

బొంబాయి మార్కెట్

బొంబాయి, అక్టోబరు 24.

ఇండి (100 కు) 170-8-0
బంగారం (1 కు) 95-1-0
పాదరస 60-8-0
ఆముదాలు 90-4-0
వేరుశెనగ రెడి 28-12-0
ఆవాలు విత్తులు రెడి 25-4-0
ఆవాలు నూనె రెడి 14-10-0
ఆముదము విత్తులు రెడి 10 2-0
వేరు శెనగనూనె రెడి 12-2-0
కొబ్బరి విత్తులు 28-12 0

70 సంవత్సరాల నుండి ప్రపంచమంతటా ప్రసిద్ధిగాంచినది.
అందరు కొనుగోలుదారులు అంగీకరించిన రకము
బాట్లీవాలా ఎగ్ మిక్స్‌చర్
మాత్రమే.
బలిజ్యారము ఇన్ స్టాయింటా అన్ని ఇబ్బందులకు
Sole Manufacturer Dr H L BATLIWALLA SONS & CO LTD
Batliwalla Building 93 B Portuguese Church Street
Tele: Add CAWASHABAD Dadar Bombay-28

కంచర్ల నిరుద్యోగం

శ్రీకాకుళం అక్టోబరు 21 [illegible] గ్రామంలో 20 వ తేదీవాడు [illegible] చదువులు చదువుకొని తమవృత్తివారిలో ప్రబలుతున్న నిరుద్యోగాన్ని నిర్మించాడు ఈగడిలో శ్రీకాకుళం జిల్లా కంచర మహాసభను [illegible] మూడ లో జరపాలని నూడా నిశ్చయించింది

సంఘ అధ్యక్షులుగా శ్రీ కంచరి మల్లుగారి వెంకటరత్నం, కార్యదర్శిగా శ్రీ మేస్త్రీగారి జగన్నాథం సభ్యులుగా శ్రీయుతులు సూర్యనారాయణ చక్యనారాయణ, జగన్నాథం దీపబంగు పోమబాధ సాహు, ఉగాది సాహు, జగన్నాథ సాహులు నిర్ణయ అయినారు



ఈనెల 21 22 తేదీలలో హైదరాబాదులో జరిగిన ఆంధ్రనాటక కళాపరిషత్తు 19 వ వార్షిక మహాధి అహ్వాన సంఘాధ్యక్షుడు హైదరాబాదు వ్యవసాయమంత్రి డా॥ ఎం చెన్నారెడ్డిగారు ప్రతినిధులకు స్వాగతమిస్తున్నారు

పరిషత్ సభలో ప్రారంభోపన్యాసం చేస్తున్న బందా కనకలింగేశ్వరరావుగారు

ఇజ్రేల్ సరిహద్దులకు సిరియా సేనల ఉరికింపు

50 మైళ్ల పొడుగునా సాయుధ సంరంభం

లండన్ అక్టోబర్ 26: నిన్నరాత్రి ఇజ్రేల్ సిరియా సరిహద్దుల్లో తీవ్ర సంఘర్షణ జరగటంవల్ల 50 మైళ్ళ పొడుగునవున్న సరిహద్దులకు సిరియా సేనలను ఉరికించింది ఇటీవల కొంతకాలంనుంచీ పెరుగుతున్న వైరుధ్య నిన్నరాత్రి ఇజ్రేలీదాడితో విషమించింది ఈ దాడి జరిపినందుకు సమితి పాలసీదారు కార్యదర్శి హామర్షోల్డ్ ఇజ్రేల్ ని నిరసించింది

ఇజ్రేలీ సైనికబలం ఒకటి సిరియాలోకి అరమైలుదూర జొరబడి రెండు సిరియాగస్తీ పోస్టర్లను అటకాయించిందనీ తిరిగివచ్చే లోపల ముగ్గురు సిరియన్ సైనికులను చంపి 15 గురిని బందీలుగా తీసుకుపోయిందనీ సిరియను ఆరోపించారు సిరియను దాడులుజరిపి బందీలను ఇజ్రేలీలను బందీచేశారనీ దానికి ప్రతిక్రియగా తామీదాడిచేశామనీ ఇజ్రేలీలు వాదిస్తున్నారు

అరబ్ దేశాల పరస్పర సహాయఒప్పందాలు

ఇప్పుడు అరబ్ రాజ్యాలన్నిటి మధ్యనూ ఏర్పాటుచేయ ప్రయత్నాలు జరుగుతున్న పరస్పరసహాయ ఒప్పందాలు అరబ్ సైన్యతికు ఫునాదిరాళ్ళ వంటివని తూర్పుప్రధాని నజీర్ పేరు కైరోలో విలేకరులగోష్ఠిలో పర్కొంటూ సిరియా తూర్పు సిరియా-లెబనాన్ లమధ్య జరిగిన ఒప్పందాలను గురించి వివరిస్తూ ఆయన ఈ వ్యాఖ్య చేశారు

తూర్పు జోర్డాన్ కూడా ఇట్లాంటి ఒప్పందంచేసుకోగోరుగు ఆలోచిస్తున్నట్టు కైరోలో అరబ్ రాజకీయ వర్గాలు సూచిస్తున్నారు.

ట్యూబులలో ఎండ్రక్క



సిసాలలో కాకు బాను
* ఎముకులుపరిశ్రమ గాను చురుకుగాను ఉండును.
* మలినము కాకుండును
* నలుసినంత నీలికోర నీలగుటచే అది వచ్చుట తూడి.

తులెత్తి కంఠరమల పెప్పులు గుంటె బుబులకు

కలకత్తా కెమికల్ వారి వస్తువు

దక్షిణ ఇండియా ఆఫీసు
5/149 బ్రాడ్వే మద్రాసు 1

FAMOUS throughout INDIA



"వెస్టు ఎండ్ వాచ్ కంపెనీ పేరు గేట్ వే ఆఫ్ ఇండియా కు పెక్కుఏళ్లకు ముందే ప్రసిద్ధి పొందింది నేటికీ వాచీల్లో ఎక్కువవిలువకు చిహ్నగానే ఆ కంపెనీ ఉంటోంది కష్టపడి పనిచేసే వారికి, సుందరమైనవి ధరించేవారికి రకరకాలు ఉన్నవి (ధరలు రకాన్ని బట్టి ఉంటవి) ఇండియా కనుగుణ్యముగా కాలం సరిగాచూపి చిరకాలం పనిచేయుటకు వీలుగా ఇవి తయారైనవి వెస్టుఎండ్ వాచ్ పేరు చూచి కొనండి

SOWAR PRIMA CALENDAR CENTRE SECOND St 1 — Rs.165

West End Watch Co.
BOMBAY CALCUTTA
Write for FREE catalogue

పరిశ్రమ ప్రాముఖ్యతను నిరూపించుటెట్లు?

సామాన్యమానవునకు సైకిలు కుట్టువని మిషను హరికేను లాంతరుతో బాటు ఉక్కు కడ్డీని చూపినట్లయిన తను మరొకసారి ఉక్కు కడ్డీవైపు తిరిగి చూడడు అయినప్పటికి మెషీన్లకు కట్టడాలకు, ఫ్యాక్టరీలకు మనము నిత్యమూ వాడుకొను చాల వస్తువులను తయారువేయుటకు ఉక్కు తప్పనిసరిగా కావలెను

భారతీయ ఉక్కు పరిశ్రమను స్థాపించి అర్ధశతాబ్దమైనా కాకపోయినా నేడది జాతీయ ఆర్థిక వ్యవస్థలో అత్యంత ప్రాముఖ్యమైయున్నది పాలినా దాదాపు 17½ లక్షల టన్నుల ఉక్కును, మరిదేశము వృత్తి చేయజాలని దరకు వృత్తి చేయుచున్నది. యిందు తాత వృత్తి 10 లక్షల టన్నులకు పైగా యున్నది ద్వితీయ పంచవర్ష ప్రణాళిక ప్రథమ దశలోనే ఉక్కు వృత్తిని పాలినా 20 లక్షల టన్నులకు పెంచుట తాత కంపెనీ వుద్దేశము.

దేశాభ్యున్నతికి ప్రయోజనకర సంస్థ అవిరామ కృషి

దిటాటా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్

కుటుంబంమొత్తానికి ఒకేఒక టాల్కంపౌడర్

ఉత్సాహాన్ని రేకెత్తించే సువాసన గల ప్రోటెక్స్ వాణ్యమైన, సర్వ విధయోగమైన టాయిలెట్ పౌడర్ పెద్ద డబ్బాలో తక్కువ ధరకు లభ్యమౌతున్నది! ఇండియా అంతటా వేలాది కుటుంబాలు సున్నితమైన సువాసనకు ప్రోటెక్సనే ఎన్నుకుంటారు అది అన్నివిధాలా ఉపయోగించడానికి పిలైనది కావడమే కారణము

ప్రోటెక్స్ మీరు నేడు రాసుకున్నారా?

వాణ్యతకు కాలేట్—పామొలివ్ వారి హామీ

ప్రోటెక్స్ సరోపయోగమైన టాయిలెట్ పౌడర్

దీనిని రక్షణయిచ్చే

మోబిలాయిల్

మీ కారు అతి సున్నితముగ నడచేలా చేయును!

నాటకాలు లేకపోవడం సినిమాలకు కొరత

కొత్తనటులు లభించడంలేదని శ్రీ బి. యన్. రెడ్డి విచారం

మద్రాసు అక్టోబరు 24 చలనచిత్రాలలోకి కొత్త నటులు కొత్త ముఖాలు ప్రవేశించాలంటే దేశంలో బలీయమైన నాటకరంగం నాటక ఉద్యమంవుండా లని ప్రముఖ చిత్ర దర్శకుడు శ్రీ బి ఎన్ రెడ్డి నిన్న సాయంత్రం జరిగిన చలన చిత్ర గోష్ఠిలో ఉద్బోధిస్తూ అన్నారు

"అస్తమానూ పాత ముఖాలే తప్ప కొత్తముఖాలు చిత్రాలలో కనబడడం లేదని ప్రతివారూ అంటున్నారు కొత్తనటులను పరిచయం చేసి తీసుకునే అవకాశం తర్కీదు ఇచ్చే సావకాశం ప్రస్తుతం చలన చిత్రరంగంలో లేదు దేశంలో నాటకకళ సజీవమైన వుద్యమంగా అభివృద్ధిలో వున్నప్పుడు అరితేరిన నటులను ఎంచి తీసుకునే అవకాశం చలన చిత్ర నిర్మాతలకు లభిస్తుంది అటువంటి వుద్యమం మనకు లేకపోవడం ఒక కొరతే" అని శ్రీ రెడ్డి చెప్పారు

18 తో మొదలయి ఈ వీధిలో జరిగిన ఈగోపికి పారథి ఫిలిమ్స్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీరామ కృష్ణప్రసాద్ అధ్యక్షత వహించారు చిత్రాలకు పాటలు వ్రాయడంలోగల పాక శాస్త్రాలను గూర్చి శ్రీ దేవులపల్లి కృష్ణశాస్త్రి మొదలగా మాట్లాడుతూ సంగీతం సాహిత్య రెండూ సమాన ప్రాధాన్యం కలిగిన గేయమే ఉత్తమ గేయమనీ అటువంటి గేయాలు రచించినవారిలో క్షేత్రయ్య, అన్నమాచార్యులు ముఖ్యులనీ త్యాగయ్య కృతులలో సంగీతానికే ప్రాధాన్యమనీ సాహిత్యం అప్రధానమనీ అన్నారు ప్రస్తుతం సినిమా పాటలలో ముందు సంగీత దర్శకుడు 'రాగవరస' ఏర్పరిచిన తరువాత కవి పాట వ్రాయడం జరుగుతోందనీ అన్నారు

శ్రీ పాలగుమ్మి పద్మరాజు ఉపన్యసిస్తూ చలన చిత్రంలో కథలకు మామూలు పాత్రలకు గల నేడా వివరించారు "చలనచిత్రంలో కథకు ముఖ్యంగా ఉండవలసిన లక్షణం ప్రజారంజకత్వం కథ కొంచెం కుంటుపడినదని తోచినప్పుడల్లా, దానితో సంబంధంలేని అనేక ఆకర్షణలు పెట్టి చిత్రం తీయడం జరుగుతోంది అన్నారు

శ్రీ ఎస్ వి రంగారావు నటన గూర్చి మాట్లాడుతూ, మనకి కోత్రకాలు అందరికీ సమానమైనప్పటికీ ఒక్కొక్కరు ఒక్కొక్క రకంగా వానిని ప్రకటించినట్లే చలన చిత్రంలోని ప్రతిపాత్ర తన స్వభావాన్ని ఒక్కొక్క రకంగా భావం వ్యక్తపరిస్తుందనీ అపాత్ర స్వభావాన్ని అర్థం చేసుకొని నటించడంలోనే నటుని ప్రత్యేకత బయల్పడుతుందనీ అన్నారు

శ్రీ బి పి గోపాలరత్నం సెన్సార్ షిప్ సమస్యలను గూర్చి మాట్లాడారు చలన చిత్రాల్లో అశ్లీలాలు తొలగించడం కాజకీయంగా చాలామందికి అవమానకరంగా ఉంటే అంశాలను తొలగించడం తమవిధిఅని, చిత్రం కళాత్మకంగా ఉండేట్లు చూచే బాధ్యత తమదికాదనీ ఆయన అన్నారు

శ్రీ బి ఎన్ రెడ్డి దర్శకత్వాన్ని గూర్చి మాట్లాడుతూ యుద్ధానికి పూర్వపురోజుల్లో చలన చిత్ర దర్శకునికి చాలా బాధ్యత ఉండేదనీ ఈ రోజుల్లో దర్శకుడు ఏం చెయ్యాలో ఏం చేస్తున్నాడో తమకే సరిగ్గా తెలియడంలేదనీ అన్నారు నాటకరంగం సరియైనది లేకపోవడం నాటకకళ మందకొడిగా ఉండడంవల్ల చలన చిత్రాల్లోకి కొత్త నటులను ప్రవేశపెట్టడం కష్టమైపోతున్నదని ఆయన అన్నారు

శ్రీపందిరి మల్లికార్జునరావు వందన సమర్పణ చేశారు

అవామీ లీగ్ సభ్యత్వం

హిందువులను కూడా చేర్చుకొనడానికి నిర్ణయం

ఢాక్కా, అక్టోబరు 22 తూర్పు పాకిస్తాన్ అవామీ ముస్లింలీగు శాఖ నుంచి ఆ 'ముస్లిం' అనే పదాన్ని తొలగించుకుని, పట్టి అవామీ లీగుగా మారి అంగులో హిందూ ముస్లిం వివక్షత లేకుండా అందరూ చేరడానికి అనువుగా రూపం దాలుస్తున్నది

ఈ నిర్ణయాన్ని లీగు లో చేరు అమోదించారు అమోదం వచ్చిన అవతరం సభలో అ తా "హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని "షహీద్ భషానీ జిందాబాద్" అని అవామీ లీగ్ జిందాబాద్" అని నినాదాలు చేశారు

సభలో మాట్లాడుతూ సుహ్రావర్దీ హిందువులను సరిగా చూడకపోతే వారిని పాకిస్తానకు విధేయులుగా వుండమని కోరడంపడదని పాకిస్తాన్ ఏర్పడ్డ దగరనుంచీ ప్రభుత్వం హిందువులను సరిగా చూడడమే లేదని అన్నారు

భషానీ మాట్లాడుతూ మొదట ఈ సంఘను స్థాపించినప్పుడు "ముస్లిం" అన్నపదాన్ని ఎందుకు చేర్చింది, ఇప్పుడు ఎందుకు తీసివేస్తున్నదీ వివరించారు ఆయన ఈ సభలో "అవామీ ముస్లింలీగు "అవామీ లీగు"గా మత సంబంధంలేని సంఘంగా రూపొందించే తీర్మానాన్ని ప్రతిపాదించారు సభలో ఒక్కరు గుర్తు ప్పరక్కిన అందరూ ఆ తీర్మానాన్ని ఆమోదించారు

ప్రభుత్వోద్యోగులకు డిగ్రీల అవసరం

లేకుండా చేయాలని కేంద్రప్రభుత్వ ఆలోచన

న్యూఢిల్లీ అక్టోబర్ 23 ఇకనుంచీ ప్రభుత్వోద్యోగాలకు డిగ్రీలు అవసరం లేకుండా చేయాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నదని విద్యామంత్రి అజాద్ నేడిక్కడ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవంలో ప్రసంగిస్తూ చెప్పడింది

"ఇంతవరకూ డిగ్రీ అన్నది ప్రభుత్వోద్యోగాలకు తప్పనిసరి అని భావిస్తున్నాము ఈ పదతిని తొలగించి డిగ్రీకన్నా గిక్కువ విద్యకోసే ప్రభుత్వోద్యోగాలలోకి ఎంగుకు తీసుకోకూడదు అని ఆలోచిస్తున్నాము ఇదే కనుక జరిగితే, కళాశాల చదువుల తరవాత ఉద్యోగాలు లేకుండానూ, తగిన ఉద్యోగాలు లేకుండానూ బాధపడే విద్యార్థులనేకమంది మైనార్టులు దగువు పూర్తిచేయటంకోసే ఉద్యోగాల్లో ప్రవేశించ వీలవుతుంది' అని ఆయన వివరించారు

నేను టీసి



నేను దేశానికి బంగారం మీకొస్తున్నాను

నాకథ గంధర్వ కన్యల కథగా తేచవచ్చు, కాని నాది నిజమైన గాథ! తేటలలో వున్నప్పుడు నాచుట్టూ ఎకరాలకు ఎకరాలకొద్దీవున్న తేయాకును ప్రజలు త్రాగగలరని నేనెన్నడూ ఊహించలేదు ఒక ఏడాదికి మించి మరొక ఏడాది నముదాలు దాటివెళ్లి లక్షలాది గృహాలకు నంతోషం తలిగించగలననికూడా అనుకోలేదు

నిరుడు నాదేశానికి విదేశ ద్రవ్య మారకంకింద 147 కోట్ల రూపాయలను నేను సంపాదించాను ఎంతడబ్బు అయినాసరే విదేశాలలోని ప్రజలకు కప్పు టీ వుండి తీరవలసిందే యాదృచ్ఛికంగా చెప్పవలసివస్తే విదేశాలకు ఎగుమతులద్వారా దేశానికి భాగ్యం చేకూర్చేవారిలో నాదే అగ్రస్థానం

నావల్ల కలుగుతున్న లాభాలలో ఇదే అఖరిమాట కాదు ఎగుమతి సుంకం సెంట్రల్ ఎక్సైజు వ్యవసాయాదాయపన్నును రోడ్డుపన్ను అక్కాయి ఆదాయంపన్ను మున్నగువాటిద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కోశాగారాలకు ఎంతగానో సంపాదించి పెడ్తున్నాను

నానహాయంతో మనప్రభుత్వం ప్రజాక్షేమానికి ఉపకరించగల ఎన్నో ప్రాజెక్టులను నిర్మిస్తున్నందుకు నేను ఎంతగానో గర్వపడవచ్చు—ఈ ప్రాజెక్టులన్నీ మనదేశాన్ని రోజురోజుకు మరింత భాగ్యవంతం, మరింతగా శక్తివంతంచేసేవే.

నేను టీసి—నేను నాదేశానికి సహాయం చేస్తున్నాను

TEA BOARD INDIA

ప్రకటన

25 వ తేదీ మహార్నవమి యగుటచే మా కార్యాలయమునకు సెలవు అందువల్ల 26 వ తేదీ బుధవారము పత్రిక వెలువడదు మేనేజరు

గంటల పంచాంగం

శ్రీమన్మన్మథ సం॥ ఆశ్వయుజ శు॥ నవమి 1955 అం॥ అక్టోబరు 24 మంగళవారం సం॥ నవమి 18-56 క్రమ 18-88వర్జ్యం 17-47 ల 19-29కు ఆయుధపూజ

శు॥ దశమి అక్టోబరు 25 బుధవారం బు॥ దశమి 19-34 ధని 14 55 వర్జ్యం 22-17 ల 23-55కు

ఆంధ్రపత్రిక

ఒక రోజున మొదలిడిన
పనులను తప్పకుండా తన మనుమలు గాని
కాదంటే కనీసం పేరుమనుమలకి
తరతరాలకు తరతరాల తరతరాలెళ్లి
(మహాభారతము)

శ్రీ మన్మన్మథ సం॥ ఆశ్వయుజ శు॥ నవమి
మంగళవారం

ముఖ్యమంత్రుల సమావేశ చర్చలు

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ వ్యవహారాలను దర్శించడానికి జరిగిన ముఖ్యమంత్రుల సమావేశం సమాప్తమైనది ఇలాంటి సమావేశాల్లో నిర్ణయాలు జరక్కపు. వివాదాస్పద విషయాలపై రాజీని సాధించడానికి ప్రయత్నాలు జరగవు కేవలం పరిపాలనా సమస్యలను రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమాన్ని మాత్రమే ముఖ్యమంత్రులు విచారించారు ఆంధ్ర – హైదరాబాదు ముఖ్యమంత్రులు విశాలాంధ్రను వెంటనే ఏర్పాటుచేయడం గురించి ఇష్టాగోష్ఠిగా సంప్రతించుకున్నట్లు కన్పిస్తున్నది విశాలాంధ్ర ఏర్పడ్డం గురించి, ఏర్పడవలసిన అవసరం గురించి అభిప్రాయ భేదాలు లేవు ఇతర రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణతో పాటు జరగాలా? లేక ఫజలాలీ సంఘం సూచించినట్లు ఈ వ్యవహారాన్ని 1961 వరకూ వాయిదా వేయాలా? అనే విషయంలోనే ఆంధ్ర హైదరాబాద్ నాయకుల మధ్య వికాభిప్రాయం కుదరవలసినట్లు కన్పిస్తుంది కొద్దిమంది హైదరాబాదీలు మాత్రం విశాలాంధ్ర నేడు గాదు, 1961–వ సంవత్సరంలో గాదు, ఎన్నడూ ఏర్పడరాదని అభిప్రాయపడినట్లు కన్పిస్తున్నది

హైదరాబాద్ రెవన్యూ మంత్రి, హైదరాబాద్ కాంగ్రెస్ సంఘం మాజీ అధ్యక్షుడు, తెలంగాణ ప్రముఖుడు శ్రీ కొండా వెంకటరంగారెడ్డి గారున్నూ ఇదేఅభిప్రాయంలో వున్నారనే భావం కొత్తగూడెం నుంచి వచ్చిన వార్తలవల్ల కలిగినది కాని కొత్తగూడెంలో ఈ విధంగా వ్యవహరించి యుండలేదని శ్రీ రంగారెడ్డిగారు ప్రకటించినందువల్ల విశాలాంధ్రకు బాధు విముఖులు కాకపోవచ్చునే అభిప్రాయంకలుగుచున్నది విశాలాంధ్ర నిర్మాణాన్ని రాజకీయదృష్టితో గాక ఆర్థిక దృష్టితో పరిశీలించితే అన్ని విషయాలు మీదా ఆంధ్ర, హైదరాబాద్ నాయకులకు అభిప్రాయభేదాలుండేందుకే అవకాశం వుండదు పరిగణా – ఎకాభిప్రాయానికి రాగలరు

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కార్యక్రమం 1956 అక్టోబరు 1 వ తేదీలోగా పూర్తి కావాలని ముఖ్య మంత్రుల సమావేశం నిశ్చయించింది రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ పూర్తి కాగానే నూత్న రాష్ట్రాల్లో ఎన్నికలు జరగడానికి వీలుగా నియోజక వర్గాల పునర్వర్గీకరణ జరగాల్సి వుంటుంది పదిహేను ఇరవై మాసాల క్రితమే నియోజక వర్గాల పునర్వర్గీకరణ జరిగింది తిరిగి దాదాపు దేశం అంతటా ఈ నియోజకవర్గాల పునర్వర్గీకరణ జరగాలి కనీసం నాలుగు మాసాల వ్యవధి అయినా కావలసివుంటుంది, ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయడానికి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ నూత్న రాష్ట్రాల పరిహద్దుల నిర్ణయం, మొదలైనవ్యవహారాలన్నీ పూర్తి అయిన తదుపరిగాని నియోజకవర్గాల పునర్వర్గీకరణ ప్రారంభం కావడానికి లేదు కాలయాపన జరగకుండా కార్యక్రమం త్వరితంగా జరగడానికి ఏవే దర్యలు తీసుకోవలసివుంటుందో ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ పథకాన్ని, ప్రతిరాష్ట్ర శాసనసభ, ఆ రాష్ట్రానికి సంబంధించినంతవరకు, ఆమోదించవలసివుంటుంది అధ్యక్షుని సూచనల ప్రకారం ప్రతిరాష్ట్ర శాసనసభ ఈ విధంగా ఆమోదం తెలిపితే గాని, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన శాసనాన్ని చేయడానికి వీలు లేదు రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ సంఘం ప్రతిపాదనలను అంగీకరించలేక, నిరాకరించలేకపోయిన శాసనసభలు కాలయాపన చేయవచ్చును ఆ ప్రమాదాన్ని నివారించడానికి వీలుగా రాజ్యాంగంలోని 3 వ సెక్షన్‌ను సవరించడానికి అవసరమైన దర్యలు తీసుకోవలసి వుంటుందని ముఖ్యమంత్రులు అభిప్రాయపడ్డారు

ఈ సందర్భంలో ఒక్క విషయాన్ని ముఖ్యమంత్రులు గమనించలేదేమో అని పిస్తున్నది ఫజలాలీ సంఘ ప్రతిపాదనల ప్రకారం రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ పూర్తి అయిన తరువాత దశాబ్దాలుగా జరుగుతున్న భాషారాష్ట్రాల ఆందోళన సమసిపోతుందని ముఖ్యమంత్రులు భావించినట్లు కన్పిస్తుంది 1961 వరకూ విశాలాంధ్రపైనిర్ణయాన్ని వాయిదా వేయాలనే, ప్రతిపాదనను నవరించని పక్షంలో తిరిగి అయిదారు సంవత్సరాల తర్వాత విశాలాంధ్రపై నిర్ణయం జరిగే సందర్భంలో ఇతర ప్రాంతాల్లో కూడా ఆందోళన ప్రారంభం కావచ్చును కాబట్టి రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణను స్థిరంగా వుండేటట్లు చేయాలంటే విశాలాంధ్ర విషయం మీద కూడా ఇప్పుడే నిర్ణయం జరగడానికి వీలుచేయాలి వివిధ రాష్ట్రీయ కాంగ్రెస్ సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం ఇందుకు సంబంధించిన మార్పులను సూచించవచ్చును

ఉద్యోగాల విషయంలో ప్రస్తుత ఏర్పాట్లను మార్చకుండా వుండడమే మంచిదని ముఖ్యమంత్రులు అభిప్రాయపడ్డారు ఈ విషయాన్ని మరొకసారి పరిశీలించడం అవసరం కావచ్చును

సంప్రతింపుల ద్వారా పరిహద్దు సమస్యలు పరిష్కరించుకోవడానికి ప్రయత్నించడం ఎక్కువ హర్షణీయమనే ముఖ్యమంత్రుల నిర్ణయం ప్రశంసనీయమైనదే కాని కొన్ని సరిహద్దు సమస్యలపై సంప్రతింపులకు కూడా అవకాశం లేనప్పుడు పరిహద్దు నిర్ణాయక సంఘాలను నియమించడమే ఎక్కువ హర్షణీయం ఈ విషయాన్ని కూడా అంగీకరించవలసి వుంటుంది

శాసనసభలరద్దు అనవసరమని భావన

(1 వ పేజీ తరువాయి)

ప్రస్తుతంవున్న రాష్ట్రాల శాసనసభలను రద్దుచేయాల్సిన అవసరమేమీ బలంచిక్కలేదు ఇది కొత్తకొలం ఏకీకరణ కొన్ని మార్పులతో పనిచేస్తాయి రాష్ట్రాలలో వచ్చే మార్పులమట్టికాదు శాసన సభలలో ఈ మార్పులు జరుగుతాయి

రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ వల్ల ఏర్పడే శాంతిభద్రతల సంరక్షణ సమస్యలను కూడా ముఖ్యమంత్రులు చర్చించారు అయితే ఇవి అంతరాష్ట్ర ప్రమేయాన్ని గా ఉండడమే కాకుండా ప్రభుత్వం ఏకీకరణలో ప్రజలు గావుంది ఒక్క బొంబాయి పంజాబులు విషయంలో మినహా తక్కిన రాష్ట్రాల విషయంలో పెద్ద అవాంతరం ఏమీ కన్పించలేదు ముందు గూడా ఈపరిస్థితి ఇట్లా కే ఉండవచ్చునని వీరు అనుకుంటున్నారు

ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ చివరకు మాట్లాడుతూ ప్రస్తుతం వున్న ప్రశాంతి వాతావరణాన్ని మంగ గూడా కాపాడి నలసివున్న మని హెచ్చరించారు

ప్రాంతాలవారీ ఖర్చులు జరుగుతాయి

ఈ సందర్భంలో ఫజలాలీ సంఘ ప్రముఖుడ్ని గూర్చి రెండో పంచవర్ష ప్రణాళిక క్రింద కేటాయింపుల గూర్చి గూడా కొంత చర్చ జరిగింది రాజప్రముఖ్ లను రద్దుచేయడం గురించి మని ముఖ్య మంత్రులు అందరూ ఒక్కటిగా భావించారు ఇక రెండో ప్రణాళిక ఖర్చుల విషయంలో ఎంత ఖర్చును ఎప్రాంతానికి కేటాయించాలో, దాని నంతా ఆప్రాంతం మీద ఖర్చు పెట్టడమే మంచిదని వీరు భావిస్తున్నారు ఉదాహరణకు బొంబాయిలో కొంత మొత్తం ఈ ప్రణాళిక క్రింద కేటాయించారు అలా బొంబాయిలో కలిసిపోయిన తర్వాత గూడా, అమొత్తాన్ని ఆరాష్ట్రం మీద ఖర్చుపెడతారు ఇక విద్య ఆరోగ్యం మొదలైన అంశాల విషయంలో అయా రాష్ట్రాల ఖర్చుల జాబితాను బట్టి పునర్వ్యవస్థీకరణం అనంతరం ఖర్చులు నిర్ణయిస్తారు

ఈ కార్యక్రమం అంతా నిర్ణయం కాకముందు అసలు దర్యల ఇంకా ప్రారంభం కాకముందు పశ్చిమ బెంగాలు ముఖ్యమంత్రి డా॥ బి సి రాయ్ మాట్లాడుతూ ఫజలాలీ సంఘం పశ్చిమబెంగాలు కోర్కెలను గమనించనేలేదని వాటిని ఆమోదించలేదని అన్నారు మరి కొంతమంది 'సి' తరగతి రాష్ట్రాలవారు తమ రాష్ట్రాలను ఉన్నవి ఉన్నట్టుగా వుంచవలసిందిగా కోరారు. ఇలాటివాటిల్లో ఢిల్లీ కూర్గులు మేఘాలయ దగినవి తిరుగుబాటు ముఖ్యమంత్రి తమ రాష్ట్రం లోని తమిళ కాలూకాలను తొలగించి, మద్రాసు రాష్ట్రంలో చేర్చడం తమరాష్ట్రం ప్రజలకు ఎంతమాత్రం ఇష్టంలేదని తెలియపరిచారు

ఐ ఎ యస్, ఐ ఎఫ్ యస్ మొదలైన అఖిల భారత ఉద్యోగాలు తప్ప కొత్తగా విద్య వైద్యం ఇంజనీరింగు మొదలైన శాఖల్లో అఖిలభారత ఉద్యోగవ్యవస్థను ఏర్పరచడం అవసరమని ముఖ్యమంత్రులు భావించారు. ఈ విషయమై ఫజలాలీ సంఘం చేసిన సిఫార్సు అనవసరమని గూడా భావించారు

ముఖ్యమంత్రులంతా రేపు వారివారి రాష్ట్రాలకు బయలుదేరిపోతారు.

విశాలాంధ్ర సమస్య వెంటనే తేలిపోవాలి

(1 వ పేజీ తరువాయి

లాలీసంఘం నివేదిక బయటపడిన వెంటనే బొంబాయిని ఉమ్మడి రాష్ట్రంగా వుండడమే బాగుంటుందేమోనని అంతా అనుకున్నారు గుజరాతీలు ఈ వుమ్మడి రాష్ట్రవాదాన్ని మొదట బలపరిచారు గాని మహారాష్ట్రులు విడదీయనగూడా చెప్పి యీ రాష్ట్రాన్ని యే రాష్ట్రం కావడం అని అడిగితే సరికి గుజరాతీలు మనం కలవేళారు దానిని కలపకుండా వుంటే ఉమ్మడి రాష్ట్రంలో ఉండటానికి వీరు ఇష్టపడు గూడా సిద్ధమే గాని అది మహారాష్ట్రులకు ఇష్టంగా లేదు ఈ విధంగా ఉమ్మడి రాష్ట్రం ఏర్పడటానికి ఉండవలసిన సమస్యను ఫజలాలీ సంఘం చెప్పినట్లుగా మరో విధంగా పరిష్కారం చెయ్యవలసిన అవసరం విధిగా ఏర్పడుతోంది దీనిపై భారత ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం చేసినా అందువల్ల మరికొన్ని సమస్యలు పుట్టుకొస్తాయి వాటికోసం వేరు వేరు నిర్ణయాలు చేయవలసి వుంటుందని అలా తిరాటిల్లోనే విశాలాంధ్ర, బంబాయి మధ్య ప్రదేశ్ వ్యవహారాలు పర్యవసానాలు రాజకీయవాదులు భావిస్తున్నారు

మధ్యప్రదేశ్ సమస్యలు

మధ్యప్రదేశ్ విషయంలో మధ్యభారత్, భోపాల్ ముఖ్య మంత్రులకు కొత్త మధ్యప్రదేశ్‌లో కలియడం ఎంతో మాత్రము ఇష్టంలేదని తెలుస్తున్నది కాని మధ్యభారత్, భోపాల్‌లను రెండింటిని మాత్రం కలిపితే వీరికి అభ్యంతరంలేదు ఇదే జరిగితే వింధ్య ప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలవారు తింపులకు కూడా అవకాశం లేనప్పుడు పరిహద్దు నిర్ణాయక సంఘాలను నియమించడమే ఎక్కువ హర్షణీయం ఈ విషయాన్ని కూడా అంగీకరించవలసి వుంటుంది

ఉత్తరప్రదేశ్‌లో చేరుకోమనవచ్చు ఈ భాషాలకు విరుద్ధంగా కొత్త మధ్యప్రదేశ్ ఫజలాలీ సంఘం చెప్పినట్లు ఏర్పాటు చెయ్యడమే మంచిదంటున్నవారు గూడా వున్నారు కైశల్యం విషయంలో ఇది ఎంతో పెద్దదిగా వుండేమాట నిజమేఅయినా ఇందువల్ల కలిగే ఇతరమయిన లాభాలు ఎన్నో వున్నాయి అందులో ముఖ్యమైనది ముద్యకొరకే లో గ్యాలియర్ ఇందూర్ల తిగాడా సమసిపోవడం

పశ్చిమ విషయమై పోరుబారం నాడు ప్రధానమంత్రి మాస్టర్ తారా సింగ్ లు కలుసుకొని మాట్లాడుకొని పంజాబులో చేర్చరాదనేభావం బలంగా వుంది కాన్ని పంజాబులో కలపకపోతే గుర్తు వుంటే పక్షంలో దానికి రాష్ట్ర స్థాయిమాత్రం వుండదు కేంద్రపాలిత ప్రాంతంగా మాత్రమే వుంటుంది

కేవలం కొత్త రాష్ట్రాలు

ఈ కొత్తరాష్ట్రాలను ఏర్పాటు చేసేప్పుడు ఎట్లా ఏర్పాటుచేస్తే బాగుంటుందో సూచిస్తూ కొత్తరాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధాన మంత్రికి ఒక ఉత్తరం వ్రాశారు దాన్ని ప్రధాన మంత్రి ముఖ్య మంత్రుల ఎదిలో చదివి వినిపించి అందులో కొన్ని అంశాలు బాగా వున్నాయన్నారు ఫజలాలీ సంఘ సిఫార్సులపై తీసుకునే నిర్ణయాల ప్రకారం ఏర్పాటయ్యే కొత్త రాష్ట్రాలను ఒక జాబితాలో పేర్కొంటే నిర్ణయాలు మన్నట్లు కాక, కొత్తగా రాష్ట్రాలను సృష్టిస్తున్నట్లుగా రాష్ట్ర పునర్వ్యవస్థీకరణం బిల్లులో వుండేలా మంచిదని అయన సూచించారు యీ భాగం అందరికీ నచ్చింది

ప్రాంతాల మార్పులో వచ్చే సమస్యలు

అక్కడక్కడ యీరాష్ట్రాలను ఏర్పాటు చేసేప్పుడు కొన్నికొన్ని జాగ్రత్తలను గూడా వహించవలసి వుంటుంది ఒక రాష్ట్రంలో ప్రాంతాలను, ఇంకో రాష్ట్రంలో కలుపుతున్నవుడు, అక్కడ, ఇక్కడ వున్న పన్నుల విషయములో తేడాలువుండే వాటని ఆపశంగానే అందరికీ బర్తిపచేస్తే ప్రజలు యిబ్బంది పడవలసివస్తుంది అసలు రాష్ట్రంలోని పన్నులను కొత్తగా కలిసిన ప్రాంతాలలోని పన్నులను సమస్థితిలోకి తెచ్చేటందుకు మూడో, నాలుగో సంవత్సరాలు వ్యవధి అవసరం అని అనుకొని, అట్లా ఏర్పాట్లుచేసుకొని, వ్యవహారాన్ని జడిపించడం మంచిదని గూడా సూచించారు. ఈ సూచన గూడా కొన్నవారందరి తిక్కన ముఖ్యమంత్రులు తమ ఏకీభావాన్ని ప్రకటించారు

'ధర్మసత్రంగా' ఉండ సార్ నిరాకరణ

సార్‌బ్రుకెన్ అక్టోబర్ 23

సార్‌లాండ్‌లోని అమూల్యమయిన ఇనుము, ఉక్కు గనుల ప్రాంతాన్ని ఒక ప్రత్యేక కమిషనర్ అధ్యక్షతన అఖిల యూరప్ అన్యోన్యత ఉంచాలన్న ప్రతిపాదనకు సార్ ప్రజలు నేడు జనవాక్యంలో నిరాకరించారు ప్రతిపాదనకు అనుకూలంగా 2,01,978 మందీ, ప్రతికూలంగా 4,28,484 మందీ వోటు చేశారు.

ద్వారం వారికి గడియారం వారికి సమ్మానం

మదరాసు అక్టో 24 చెన్నపురి ఆంధ్రమహాధియాజనవ్యవస్థ రేపు 25 వ తేదీ పాయంత్రం 6 గంటలకు సభాభవనంలో సుప్రసిద్ధ కవులు గడియారం వెంకటశేషశాస్త్రిగారికి, డా॥ ద్వారం వెంకటస్వామి నాయుడుగారికి సత్కారం జరుగును శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ అధ్యక్షతన విశిష్టాతిథి శ్రీయుతులు దేవులపల్లి కృష్ణశాస్త్రి, శ్రీయం రామానుజరావు నాయుడు డా॥ గిడుగు సీతాపతి ఆచార్య పాంబర్తి శ్రీ ముసిగొండన్ వెంకటరామయ్యర్, శ్రీ విలేకా గణపతిశాస్త్రి, శ్రీరంగం నారాయణబాబు మొదలయిన వారు ఉపన్యసిస్తారు

కన్యకాపరమేశ్వరి నవరాత్రులు

మదరాసు అక్టో 24 శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో రేపు 25 వ తేదీరాత్రి 9 గం॥కు కొత్తాలం బజారు నందు గుండ్రప్రదేశం జరుగుతుంది

కళాక్షేత్రంవారి రామాయణం నృత్య నాటిక

మదరాసు, అక్టో 4 మ్యూజియం థియేటర్‌లో, కళాక్షేత్ర (అడయార్) ఆధ్వర్యాన 26 వ తేదీ పాయంత్రం 6 గంటలకు "రామాయణం"లో కొన్ని దృశ్యాలను నృత్య నాటికగా ప్రదర్శిస్తారు ఎమర్పణ కళాక్షేత్ర అగ్రగణ్యురాలు శ్రీమతి రుక్మిణీదేవి

అంబత్తూరు ఆంధ్ర సంఘం

మద్రాసు, అక్టోబరు 24 — అంబత్తూరు ఆంధ్ర సంఘం కార్యాలయ ఆవరణలో రేపు పాయంత్రం 6 గంటలకు దేవిపూజ జరుగుతుంది 26 వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3 45 నుండి 4-45 వరకూ పిల్లల ఆటపాటలు ఒక గంటతాయి పాయంత్రం 5 గంటలకు పిల్లల పాటలలో శ్రీ వి ఎ సుబ్బారావు తన ఎధిపరుగు తుంది

వివేకంతో చదివి ఆలోచనా శక్తిని కలిగించుకొనండి

యువకులకు నెహ్రూ ప్రబోధం

న్యూఢిల్లీ, అక్టోబర్ 23: ఏది ఉపయోగిస్తుంది, ఏది ఉపయోగించదు, ఏది బుద్ధిని బలపరుస్తుంది, ఏది బలపరచదు అన్న విశేషణతో పుస్తకాలను చదివి ఆలోచనాశక్తిని పెంపొందించుకోవాలని ప్రధాని నెహ్రూ నేడు భారత యువజనులను ఉద్బోధించారు

కాలేజీలూ ఉన్నత విద్యాసంస్థల్లో కొత్తగా నిర్మించిన ఆయుర్వేద విద్యాలయ యువజనోత్సవంలో ప్రసంగిస్తూ నెహ్రూ ఈ మాటలు చెప్పారు దేశంలో 28 విశ్వవిద్యాలయాల నుంచి మొత్తం 1800 మంది విద్యార్థులు, విద్యార్థినులు ఈ ఉత్సవంలో పాల్గొంటున్నారు

90 నిమిషాల సేపు ప్రధాని ఈ ఉత్సవంలో ప్రసంగించారు అందులో ఆయన వివిధాంశాలనూ స్పృశించినవిధంగా వివరించారు

గొప్పపనులు చేయాలనుకొనండి

"యువజనులు గొప్ప పనులు చేయాలని ఘనకార్యములను సాధించాలని సంకల్పం పెట్టుకోవాలి భారీ ఎత్తులో, పొందుగా ఆలోచించటం నేర్చుకోవాలి. మానవచరిత్రలో ఆలోచించటమన్నది ఎప్పుడూ ఇంతే అవసరంగా లేదు ఆలోచన అన్నది ఎప్పుడూ అవసరమే అయినప్పటికీ, ప్రస్తుత పరిణామక్రమంలో జాతిమనుగడకు కూడా ఆలోచన అవసరంగా ఉన్నది

వైద్యశాస్త్రంలో మీకు అభిరుచి ఉన్నదనుకోండి ప్రపంచానికంతకీ ఉపయోగించే మహత్తర విషయాన్ని కనిపెట్టాలనే మీరు ఆలోచించాలి మీరు ఇంజనీర్లయితే, అందులో అసాధ్యకార్యాలను సాధించటానికి ప్రయత్నించండి మీరంతా మహా మేధావులు కాకపోవచ్చును కాని, చేసేది మనుషుల భారీ ఎత్తులో సాధ్యమయేట్లుగా చేయండి

ఆలోచనాశక్తి అన్నది సరయినదాన్ని చదివటంవల్ల పెరుగుతుంది మిమ్మల్ని ఆలోచించేట్లు చేసే వాటినే ఆలోచనకు పురికొల్పే వాటినే మీరు చదవాలి అది ఒక మంచి నవలకావచ్చు, పత్రిక కావచ్చు అది మిమ్మల్ని ఆలోచించేట్లు చేయగలగాలి మీరు రచయిత అభిప్రాయాలతో ఏకీభవించకపోయినా ఫరవాలేదు మీరు సొంతంగా ఆలోచించి నిర్ణయాలు చేసుకునేందుకు అది తోడ్పడగలవు

ఆలోచనకూ, చర్యలకూ సామ్యం ఉండాలి మీ ఆలోచనకు చర్యల్లోకి మార్చగలగాలి ఇది జరక్కపోతే మనకున్నలో సంఘర్షణ వస్తుంది

పాత సిద్ధాంతాలు రద్దు

ఎప్పుడో శతాబ్దాలనాటి సిద్ధాంతాలను అభిప్రాయాలను ఈ రోజుల్లో పక్కనపెట్టడం పరిశీలించి పారిశ్రామిక విప్లవం రాకముందు యూరప్ పరిస్థితులనుబట్టి కార్లమార్క్స్, తన సిద్ధాంతాలను ప్రతిపాదించాడు పాంకేతిక విజ్ఞానం అభివృద్ధి పొందుతున్నకొద్దీ గ్రామీణ జనసంఖ్య పెరిగి, ధనం కొద్దిమంది చేతుల్లో చేరుతుందని ఆయన అన్నాడు కాని అది నిజంకాలేదు గత పది ఇరవై ఏళ్ల లో యూరపులో యంత్రోత్పత్తి ఎంతో పెరిగింది అక్కడ ప్రజల జీవన పరిమాణం ఎంతో పెరిగింది

ఇప్పటివరకూ మన దేశం సాధించిన అభివృద్ధితో మనం పారిశ్రామిక విప్లవం రాకముందు యూరపు ఉన్న పాయింట్లో వచ్చాము విద్యుచ్ఛక్తి మొదలైనవాటిని వినియోగించటం అలవరుచుకోకపోతే ముందుకు పోలేము ఇంకా మన ఆవు పేడ కాలంలోనే ఉన్నాము అంతర్జాతీయ అణుశక్తి మహా ధిలో డా॥ భాభా చెప్పినట్లు, ఇంకా మన దేశంలో ప్రధాన ఇంధన పదార్థం ఆవుపేడగానే ఉన్నది

సనభారతం యువజనులకు ఎన్నో అవకాశాలను ఇస్తున్నది పారిశ్రామికీకరణ ఉద్యోగాన్ని నిర్మూలించలేదు పనిచేయగలవారు ఎక్కువగా ఉన్నారు అందువల్ల పనిచేయకుండా పట్టుదలతో పనిచేయటంవల్లనే వాటిని నిర్మూలించటం సాధ్యపడుతుంది

క్రమశిక్షణ విద్యార్థుల స్వంతమేలుకే

పాకిస్థాన్, మా సాంకేతికశాస్త్రాలకు సమాజానికి విద్యార్థుల ప్రమేయాన్ని పెంపొందించుకోవాలి మీరు జాతీయ గౌరవానికి రక్షకులుగా భావించుకోవాలి కళాశాలల, విశ్వవిద్యాలయాల నిర్వహణ విద్యార్థులకు సంబంధించింది కాదు కాబట్టి ప్రిన్సిపాల్ల అధికారుల నియామకాలు బదిలీలు తొలగింపుల విషయమై వారు పట్టించుకోకూడదు" అని విద్యామంత్రి మౌలానాఆజాద్ అధ్యక్షోపన్యాసంలో విద్యార్థుల్ని ఉద్బోధించారు

ఆయన అధ్యక్షతవల్ల ఈ ఉత్సవానికి కాలేకపోగా, విద్యాశాఖ ఉపకార్యదర్శి శ్రీ మూలి ఈ ప్రసంగాన్ని చదివారు

ప్రధాని నెహ్రూ ప్రారంభోపన్యాసాన్ని మొదటగా హిందీలో ప్రారంభించి తరవాత ఇంగ్లీషులో కొంతసేపు మాట్లాడి, చివరకు హిందీలో ముగించారు.

ఈ ద్వితీయ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవం 7 రోజులు సాగుతుంది నాటకాలు, సంగీతం నాట్యాలు, హిందీకవిత్వం, బృందగానం, బృందనృత్యం పోటీలు జరుగుతాయి

మొత్తంమీద శాంతికి ప్రాప్తి

సమితి దినోత్సవానికి నెహ్రూ సందేశం

న్యూఢిల్లీ అక్టోబరు 24 "క్రియలో మనం అనుకున్నంతగా ప్రవర్తించలేకపోయినా, మొత్తంమీద ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ శాంతి సహకారాలకు ప్రాముఖ్యతనే ఉన్నదని చెప్పక తప్పదు" అని భారత ప్రధాని నెహ్రూ ఐక్యరాజ్య సమితి దినోత్సవ సందర్భంలో ఒక సందేశం పంపుతూ ప్రకటించారు

"ఇటీవల ప్రపంచ వైరుధ్యాలను సడలించి సమితి ఆశయాల సాధనకు అడుగులు కలిగించిన సంఘటనలు కొన్ని జరిగినవి ఈ సమితి ప్రణాళిక అన్నదే మన కనుగుణదర్శిగా తీసుకుంటే మనం ఆశించే తప్పులు చేయకుండా నడవగలం

సమితి ఏర్పడి 10 సం॥ రాలే అయినప్పటికీ అది మన జాతీయ, అంతర్జాతీయ, రాజకీయ జీవితాల్లో అంతర్భాగంగా తయారయింది ఈ ఒక్క అంశమే చాలు, సమితి ప్రాధాన్యాన్ని నిరూపించటానికి సమితి లేకుండా ప్రస్తుత ప్రపంచాన్ని ఊహించటం కష్టం అవుతున్నది

అయితే తమ్మగ్న కాలంలో సమితి చేసిన పనికి పూర్తిగా తృప్తిపడ్డ వారెవరూ లేరని చెప్పవచ్చు దీనికి కారణం ప్రస్తుత విపరీత పరిణామాలే సమితి మానవజాతి ఆశలు మూర్తీభవించిన స్వరూపం అది తన లక్ష్యాలను సాధించటంద్వారా సార్థకత చెందగలదని నేను హృదయపూర్వకంగా నమ్ముకున్నాను" అని నెహ్రూ వివరించారు

సమాజాన్ని విద్యార్థుల ప్రమేయాన్ని పెంపొందించుకోవాలి మీరు జాతీయ గౌరవానికి రక్షకులుగా భావించుకోవాలి కళాశాలల, విశ్వవిద్యాలయాల నిర్వహణ విద్యార్థులకు సంబంధించింది కాదు కాబట్టి ప్రిన్సిపాల్ల అధికారుల నియామకాలు బదిలీలు తొలగింపుల విషయమై వారు పట్టించుకోకూడదు" అని విద్యామంత్రి మౌలానాఆజాద్ అధ్యక్షోపన్యాసంలో విద్యార్థుల్ని ఉద్బోధించారు

ఆయన అధ్యక్షతవల్ల ఈ ఉత్సవానికి కాలేకపోగా, విద్యాశాఖ ఉపకార్యదర్శి శ్రీ మూలి ఈ ప్రసంగాన్ని చదివారు

ప్రధాని నెహ్రూ ప్రారంభోపన్యాసాన్ని మొదటగా హిందీలో ప్రారంభించి తరవాత ఇంగ్లీషులో కొంతసేపు మాట్లాడి, చివరకు హిందీలో ముగించారు.

ఈ ద్వితీయ అంతర్విశ్వవిద్యాలయ యువజనోత్సవం 7 రోజులు సాగుతుంది నాటకాలు, సంగీతం నాట్యాలు, హిందీకవిత్వం, బృందగానం, బృందనృత్యం పోటీలు జరుగుతాయి

సూడాన్ భవిష్యత్తుకు బ్రిటిష్ అడ్డంకులు

ఈజిప్టు ప్రభుత్వ నిరసన

కైరో అక్టోబరు 23 "సూడాను స్వయం నిర్ణయాధికారాన్ని వినియోగించుకోవటం మీద పర్యవేక్షణ జరిపే అంతర్జాతీయ పర్యవేక్షణసంఘం ఏర్పడకుండా అడ్డగించాలని బ్రిటన్ ప్రయత్నిస్తున్నది దీనికి కారణం సూడాన్ రక్షణ బలాలమీద పర్యాధికారాలను బ్రిటిష్ గవర్నర్ జనరల్ చేతిలో ఉంచాలన్న ఉద్దేశమే" అని ఈజిప్టు ప్రభుత్వ ప్రతినిధి ఆరోపించారు

అంతర్జాతీయ పర్యవేక్షణ సంఘంలో ఉండవలసిన దేశాలకు తమ కార్యక్రమం ప్రారంభించ వలసిందిగా బ్రిటన్‌ను సంప్రదించకుండానే ఈజిప్టు తెలియజేసిందని బ్రిటిష్ విదేశాంగ కార్యాలయం చేసిన ఆరోపణకు జవాబిస్తూ ఈ ఉద్యోగి ఈ ఆరోపణ చేశారు పాకిస్థాన్, యుగోస్లావియా భారతదేశం, పాకిస్థాన్, స్వీడన్, స్విట్జర్లాండ్ నార్వేదేశాలు పర్యవేక్షణ సంఘంలో ఉండాలని ఉభయులూ అంగీకరించి ఉన్నవి వీటికి ఇప్పుడు ఈజిప్టు ఆహ్వానం పంపింది

"ఈజిప్టు స్వీకరించి ఈ చర్య తీసుకొనటానికి కారణం పర్యవేక్షణసంఘ ప్రథమ కర్తవ్యాలలో ఒకటి సూడాన్ రక్షణ బలాల్లోకి సర్వసేనాధిపతిని నియమించాలన్న అంశమే నవంబర్ 18 లోగా అక్కడివి విదేశీయులు బ్రిటిష్ పౌరులను ఉపసంహరించబడుతుందని ప్రభుత్వం ప్రకటించి ఆ ప్రకారం ఉద్యోగ నియామకాలని సవరించాలి 1956 ఏప్రిల్ 1 వ తేదీ లగాయితు ఈ క్రిందివర్గాలు తీసుకోవాలని సూచించారు: పట్నాలలోనూ, పల్లెలలోనూ ఉంటే సుద్ధ విక్రయశాల సంఖ్య క్రమంగా తగ్గించాలి, మద్య విక్రయశాలలు వారంలో చాలా రోజులు మూత పేయించాలి మద్య విక్రయశాలలకు ఇచ్చే సరుకు మొత్తం పరిమాణాన్ని క్రమంగా తగ్గించుకుంటూ రావాలి పారాయి బట్టీల ఉత్పత్తిని క్రమంగా తగ్గించేటట్లు చూడాలి.

నిర్దిష్టమైనపారిశ్రామిక ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్న ప్రాంతాలలోనూ, వాటి పరిసరాలలోనూ ఉంటే మద్య విక్రయశాలలు మూసివేసి ప్రత్యేక ప్రాంతాన్నం యివ్వాలి గ్రామాలలోనూ పట్టణాలలోనూ జనంనివసించేప్రాంతాలకు దగ్గరగా దుకాణాలు ఉంటకూడదు పెద్ద పెద్దపట్టణాలలో ప్రధాన వీధులలోనూ, మద్య విక్రయశాలలను సెలవు నిచ్చి పట్టయితే, తాగుడు బహిరంగంగా కన్పిస్తుంది కాబట్టి అలాటి ప్రదేశాలనుంచి వాటిని తొలగించి వేయాలి

నిషేధ పథకాన్ని ప్రాంతాల వారీగానూ, రకాలవారీగానూ విస్తృత పరచాలనే విధానాన్ని సంఘం తిరస్కరించింది 1956 మార్చి 31 వ తేదీ తర్వాత నుంచి పల్లెలందు పన్నులను పూర్తిగా నిలిపివేయాలనే ప్రస్తుత ప్రభుత్వ విధానాన్ని పూర్తిగా ఆమోదించింది ఇక కొంగాయి మందుల విషయంలో దుకాణాల సంఖ్యను క్రమంగా తగ్గించుకుంటూ రావాలనీ అదేవిధంగా వాటికి భారీ చేసే పరకు పరిమాణాలను కూడా క్రమంగా తగ్గించుకుంట

నెహ్రూతో అకాలీ చర్చలు

ప్రార్థనలు చేసి ఉపక్రమించారు

న్యూఢిల్లీ, అక్టోబరు 24: మాస్టర్ తారాసింగ్ నాయకత్వాన సిక్కుల ప్రతినిధివర్గం నేడు ప్రధానమంత్రి నెహ్రూతోనూ, పంజాబుముఖ్యమంత్రి భార్గవతోనూ పునర్నిర్మాణాన్ని చర్చించింది.

ప్రధాని మళ్లీ రమ్మంటే వచ్చి మాట్లాడగలమని తారాసింగ్ విలేఖరులకు చెప్పారు.

ఈ ప్రతినిధివర్గంలో మాస్టర్ తారాసింగ్‌తోపాటు సర్దార్ గ్యానసింగ్ రాగీ, సర్దార్ హుకుంసింగ్, గ్యాని కర్తార్ సింగ్, సర్దార్ తోఫ్ సింగ్ వున్నారు.

ప్రధానమంత్రిని కలుసుకోబోయేముందు వీరు సర్దార్ హుకుంసింగ్ ఇంట్లో ప్రార్థనలు-అరదేసుకొని బయలు దేరారు.

వాచీ

రు 6-/ లకు

పరీక్షా జ్ఞాయల్ను కిస్టు వాచీ చేసి వ్రాయండి రిపేర్లు గ్యారంటీ రూ 6/ మాత్రమే పోస్టేజీ రూ 1/ అదనం.

ఇంగ్లీషులో ఉత్తరాలు వ్రాయండి.

STANDARD WATCH Co
(A P) P B 1226, Delhi

మెండిరు నోటీసు

పూర్వదినము నుదహరించిన రోడ్డు నందిన్ కీ ప్రకటన మెండరు యీదినము సంతకము తేదీ ప్రకారిచే 1955 పంచి అక్టోబరు 31 సోమవారము మధ్యాహ్నము 12 గంటలవరకు తీసుకోబడును అదే దినము ఉదయము పోజరైన మెండరుదార్లు సమక్షమున మెండర్లు తెరవబడును మెండర్లు మరకులు, షెడ్యూలు వగైరాలు కాపీ యీ ఆఫీసునకు వచ్చి రూ 2-0-6 రెండు రూపాయల ఆరు పైసలు చెల్లించి పొందవచ్చును

కలి వివరము- కాకినాడ నుండి మూడాము రోడ్డులో 7/1 వదనుండి కాకుమ్ము పొరెంటు మట్టిరోడ్డుగాయుట ఎత్తి మేటు విలువ -రూ4850/- ధరావతు 242 8-0

మందుపోలు వెంకటరెడ్డి
ప్రెసిడెంటు పంచాయితీబోర్డు
పటవల. (తపాలా) కాకినాడ
తూర్పు గోదావరి జిల్లా

హ్యాలీ కాకెస్ కోర్టు, మద్రాసు
వాదా నెం. 8575/1955

వాది:- ఎన్ సుబ్రహ్మణ్యం చెట్టి ప్రతివాదులు -1 కొటమర్రి వంకటాచయ్య 2 కస్తూరి సురయ్య 3 కొటమర్రి వాసుదేవరావు, పార్వతీపురం, శ్రీకాకుళం జిల్లా

ఎ(టాక్టును ఇంకవరచిచందుకు నవ మరణపోరము, జయాపాసాయ్య జడ్జీ కు 1870/- రాబట్టు కొనుటకు వేయబడిన పైదావా చీఫ్ జడ్జి ఎదుట 2-11 55 న విచారించబడునని 1 వ ప్రతివాదికి యందు మూ ఆము గా తెలియపర్చడమైనది ఉ॥ 11 గంటలకు కోర్టు కాగితములో, దావా విచారణకు తుపబడి, ఎక్సుపార్టీగా నిర్ణయించబడుము. వెంకట్రావయ్య, వాది॥ అడ్వకేటు

కస్తూరి

ప్రత్యేక ఆకర్షణ గల పరిమళద్రవ్యము

జేబురుమాలలో ప్రతినిత్యం వాడుటకు వసంతైన పరిమళద్రవ్యము

బెంగాల్ కెమికల్

కలకత్తా : బొంబాయి : కాన్పూరు
ముద్రాసు స్టేటుకు డిస్ట్రిబ్యూటర్లు
మెసర్సు ఆర్ ఎల్ గౌండర్ & కం॥
59 బందరు వీధి ముద్రాసు 1
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: మెసర్సు సత్యనారాయణ ఫార్మసీ జమ్మురావీధి విజయవాడ-1 & విజయనగరం

ఆంధ్ర ఇంటర్, బి. ఎ; బి. ఎస్‌సి; బి. కాం; బి. ఎస్‌సి (ఆనర్స్); ఎం. ఎస్‌సి; ఫలితాలు

మద్రాసు, అక్టోబరు 24: గత సెప్టెంబర్‌లో జరుపబడిన ఇంటర్మీడియేట్ పరీక్షలలో, ఈ దినము రిజిస్టరు నెంబర్లు గల విద్యార్థులు ఉత్తీర్ణులైనారు.

ప్రథమశ్రేణి 806 959 1631 2098 3472 4289 4917 4925 5550 5586

ద్వితీయశ్రేణి 4 18 249 801 805 818 814 961 962 968 970 974 980 982 1318 1587 1596 1601 1602 04 09 26 2090 91 2661 62 68 65 70 71 77 88 95 97 2700 02 04 3469 78 89 90 92 3920 4227 4822 26 27 4922 5284 39 40 5646 5556 57 74 80 81 5602 6120 22 25 35 45 6494 6508 6507

పార్టు (1) లో మాత్రం ఉత్తీర్ణులు

2 7 9 10 11 12 18 14 15 16 17 20 23 24 26 28 29 30 36 48 44 48 49 50 51 52 58 54 66 57 58 59 60 63 74 75 80 81 84 85 87 88 92 95 100 2 8 9 10 17 21 24 26 80 81 84 87 89 40 41 48 247 48 55 57 58 59 60 62 68 64 66 67 71 72 97 98 302 07 15 24 26 27 29 66 88 40 41 42 48 47 48 49 52 58 57 59 60 62 64 69 70 78 74 75 77 79 80 81 88 84 86 87 92 98 401 08 28 29 32 88 85 87 89 40 41 48 44 48 51 54 56 57 59 68 65 71 72 78 76 77 79 80 85 86 91 92 94 501 07 09 10 18 14 15 17 718 25 28 84 85 41 42 44 45 46 47 49 52 54 55 56 57 58 68 74 75 76 77 79 88 84 85 87 88 90 91 94 95 96 818 20 21 22 26 24 25 27 85 86 40 41 48 47 48 49 51 55 56 57 58 60 61 62 66 957 68 65 66 69 71 78 76 77 78 85 87 88 89 90 91 92 98 94 95 96 98 99 1000 01 02 08 04 05 07 10 11 14 15 16 19 20 22 24 25 26 27 30 31 88 84 87 88 89 40 41 44 46 47 49 50 51 52 58 56 57 76 77 78 79 81 88 84 85 89 90 92 99 1100 1 2 4 7 8 9 10 18 16 19 20 22 24 27 28 29 30 31 86 84 85 88 42 48 44 45 48 1814 15 16 19 20 27 30 31 34 86 87 89 40 47 48 49 54 59 65 70 71 72 78 74 75 76 77 79 80 31 85 87 1406 7 10 14 16 17 19 20 టు 26 28 29 30 32 టు 89 40 41 42 45 46 50 51 57 60 61 68 64 1589 90 91 92 98 95 98 1600 8 5 6 8 12 17 18 19 28 29 35 36 37 38 39 40 41 43టు 49 50 51 52 53 54 55 56 58 59 60 62 69 71 78 74 77 78 80 81 82 84 85 86 87 88 89 90టు94 96 98 99 1700 2 49 51 58 54 55 56 58 62 64 65 66 67 68 69 70 71 72 78 74 75 76 78 80 88 84 85 86 89 92 98 95 96 1801 8 4 5 6 10 16 17 19 20 22 28 24 2041 42 44 46 48 49 50 51 52 58 55 56 57 58 60 61 78 74 76 88 75 86 88 89 92 99 2112 18 17 18 0 28 24 31 84 85 89 40 58 54 60 69 79 80 81 84 86 87 88 90 92 98 95 96 97 99 2200 1 2 5 6 7 8 11 12 14 15 17 19 21 24 27 28 29 30 31 32 38 35 37 34 44 45 46 47 50 54 55 88 84 88 86 91 98 94 97 2300 2 8 4 5 15 16 20 21 22 24 25 26 32 88 87 38 40 41 42 48 45 58 55 56 68 64 67 68 78 74 77 79 91 95 98 2401 2 8 6 7 9 11 12 18 14 15 16 18 19 20 21 22 2659 67 75 78 80 81 82 84 90 92 96 98 2701 6 7 9 12 14 15 17 18 19 20 21 26 28 32 38 36 37 38 40 48 48 50 51 52 58 54 55 58 62 68 64 65 68 69 71 72 78 74 78 79 81 88 84 88 2829 32 37 40 41 48 48 50 51 52 58 54 55 57 58 59 61 62 68 67 69 78 74 75 78 80 82 88 85 86 87 89 91 95 96 97 2900 1 8 9 14 16 17 18 22 24 26 27 28 29 30 32 88 34 36 45 47 49 51 54 55 56 3230 81 84 85 86 87 38 39 40 41 42 48 44 49 50 51 52 61 62 68 64 65 67 68 70 71 72 75 76 77 79 3507 8 9 11 12 18 19 21 22 28 26 28 30 32 37 38 40 44 45 47 49 50 51 52 56 58 60 70 71 78 74 75 77 79 80 81 88 86 88 89 90 91 97 3400 1 2 3 4 10 11 12 18 14 15 17 18 19 20 22 26 74 77 78 79 81 85 86 87 98 3601 2 14 20 22 28 24 25 29 30 34 37 38 39 58 54 56 57 58 68 64 65 67 68 69 70 75 77 79 80 81 82 84 85 86 88 89 90 91 92 98 94 95 96 97 98 3610 14 15 16 17 18 19 21 22 28 24 25 26 27 28 30 31 32 38 35 36 37 38 39 40 41 42 44 45 46 47 49 50 51 52 58 55 56 57 58 59 60 61 62 64 65 66 67 68 69 70 71 72 78 74 75 76 77 78 79 80 81 88 84 85 86 87 88 89 90 91 92 94 95 96 97 98 3700 01 02 04 05 06 07 08 09 10 11 12 14 15 16 17 18 19 20 22 24 26 28 29 30 31 32 33 34 35 36 37 38 39 40 41 42 43 44 45 46 47 48 49 50 51 52 53 54 55 56 57 58 60 టు 68 70 టు 78 81 3428 26 28 29 30 31 88 టు 88 41 42 44 45 2658 59 60 64 67 72 75 76 78 79 82 84 86 89 90 98 2708 6 8 9 12 14 15 17 19 20 22 26 25 26 27 28 80 82 86 88 40 48 44 టు 49 50టు 55 61 62 89 91 టు 97 99 2800 2 5 7 8 9 10 11 12 15 16 18 20 21 28 22 24 25 26 27 2959 60 61 68 65 66 67 70టు75టు 79 88 84 85 87 86 89 90 91 95 96 97 98 2962 39 80 81 82 84 85 86 87 45 46 47 8807 8 9 11 12 15 17 18 19 21 24 26 28 29 30 86 84 87 88 40 42 61 టు 65 67 68 8424 25 26 28 29 71 74 75 77 78 79 81 టు 87 91 98 96 98 8500-1 2 8 4 5 6 9 10 11 18 14 15 16 19 20 22 టు 27 80 టు 89 41 42 44 46 51 58 99 8600 1 8 5 6 7 8 9 8745 47 49 50 51 52 58 54 56 8981 82 88 84 87 89 51 56 57 98 99 4000 1 8 4 5 58 59 60 61 62 68 64 65 69 70 72 74 75 76 78 80 81 82 4102 8 5 6 84 57 58 59 60 4211 18 14 15 16 18 20 22 28 24 25 29 80 81 82 88 85 86 87 88 41 42 44 45 46 47 49 51 52 55 56 58 59 60 61 62 68 64 65 66 67 69 70 71 72 78 74 75 76 77 78 81 82 84 85 89 91 96 94 96 4800 1 2 8 4 6 14 16 21 22 66 67 68 69 70 72 74 75 76 77 80 81 82 88 84 86 87 88 90 98 94 95 4518 19 21 2 28 24 25 26 27 28 29 80 81 82 88 84 85 86 87 88 89 40 42 4446 47 48 52 58 56 4749 50 51 52 58 57 59 60 61 65 66 68 86 88 89 90 4628 25 28 29 30 32 88 84 85 88 89 86 57 58 61 82 88 85 86 87 88 90 91 4918 20 21 24 27 85 86 87 89 41 48 41 51 52 58 54 55 56 57 68 64 65 67 68 69 70 71 72 78 78 79 81 84 5016 17 18 19 20 22 28 24 25 26 27 28 9 96 97 98 19 5100 2 8 4 5 7 8 5288 85 86 87 88 41 44 45 46 49 51 55 56 57 58 81 82 88 84 85 86 87 88 89 90 91 94 94 95 5882 83 84 86 89 40 41 42 48 44 45 49 50 51 52 55 56 57 59 62 86 87 88 89 90 98 5474 75 76 77 78 79 80 88 5551 58 54 58 58 59 64 65 66 68 72 84 88 89 91 92 98 94 95 97 99 5600 8 4 7 14 15 16 17 18 20 21 28 26 28 29 81 88 85 86 88 89 40 48 44 45 47 48 49 58 54 55 57 58 59 61 64 66 6769 70 72 78 75 77 8455 86 87 2 28 24 25 29 80 81 82 86 87 88 40 42 48 44 46 5902 8 7 8 10 11 18 15 16 18 20 22 28 25 27 29 82 84 85 6119 21 28 24 27 9 80 88 84 86 88 89 42 48 49 50 51 58 57 58 59 60 68 64 65 68 69 71 72 78 74 75 76 81 88 84 85 86 88 89 92 98 94 96 99 6204 85 86 87 88 89 42 48 45 47 48 49 50 51 58 54 55 6819 20 21 22 28 24 26 27 28 29 80 81 82 88 84 85 87 40 41 42 44 46 47 49 51 52 58 54 55 56 57 58 6495 98 6100 1 4 9 10 12 16 17 18 19 20 28 24 26 27 28 29 80 88 87 88 40 41 44 68 69 70 71 72 78 75 76 77 78 79 80 81 82 6688 84 86 57 89 90 91 92 94 96 97 98 99 6700 1 2 8

పార్టు III

50 51 66 67 68 78 160 61 62 67 68 71 78 75 76 77 81 84 85 88 91 92 95 97-ఎ 205 11 18 17 16 17 18 19 21 22 28 62 88 84 85 87 40 41 42 56 81 88 87 88 92 98 94 810 20 74 76 81 84 408 8 11 12 15 16 20 22 28 27 641 48 45 46 47 48 58 57 59 60 61 62 68 65 66 67 70 71 72 78 78 77 82 83 1618 74 84 89 90 94 1700 74 10 11 12 18 15 16 18 24 27 32 88 34 36 39 41 48 46 47 49 51 52 55 56 58 60 61 64 65 66 68 72 75 76 77 78 80 81 82 88 84 85 86 87 88 89 90 91 92 94 96 97 98 99 600 8 7 9 18 21 24 26 26 27 28 29 32 88 84 88 89 41 46 48 51 52 55 57 58 59 60 61 66 67 70 72 74 75 78 79 80 88 84 87 88 90 95 96 99 700 1 2 8 4 5 7 8 9 10 12 18 29 86 98 800 1 2 4 5 9 14 80 81 88 85 89 92 98 96 97 99 900 8 6 8 9 11 12 18 14 21 22 24 25 26 27 28 32 88 84 85 87 88 51 52 58 56 1084 89 41 46 50 60 61 65 66 67 71 72 1166 67 68 72 76 84 87 89 90 96 94 95 97 99 1201 2 4 6 8 9 11 12 18 18 28 24 28 29 31 88 84 86 87 89 40 42 48 50 52 55 56 57 65 66 68 69 71 72 76 77 78 80 81 82 88 84 85 94 95 1302 8 4 5 7 8 9 10 20 71 72 78 74 75 77 87 88 90 92 94 95 96 98 99 1401 88 84 85 86 90 91 92 96 97 98 99 1501 5 7 9 10 11 18 16 19 20 21 22 26 25 29 81 82 88 84 85 87 40 41 42 56 81 88 87 58 92 98 94 810 20 74 76 81 84 408 8 11 12 15 16 20 22 28 27 641 48 45 46 47 48 58 57 59 60 61 62 68 65 66 68 72 75 74 76 77 82 88

హైదరాబాదు ఎరుకల సంఘం

అభివృద్ధి చెందడానికి కృషి

మధిర, అక్టోబరు 20 హైదరాబాద్ (తెలంగాణా) రాష్ట్ర ఎరుకల కార్యకర్తల సమావేశం తమ్మా ఇక్కడ హైదరాబాద్ కేంద్ర సంఘ అధ్యక్షుడు శ్రీ యస్ పి హెచ్ మారుతరావు అధ్యక్షతన జరిగింది పలు ప్రాంతాలనుంచి సమీపించిన కార్యకర్తలు హాజరయ్యారు. సాహార ప్రతినిధులుగా ప్రత్యేకాహ్వానంపై ఆంధ్ర ఎరుకల సంఘ నాయకులు శ్రీయుతులు రామేశ్వరం నాగయ్య రాయల సూర్యనారాయణ, పుట్టబంతి వెంకటేశ్వర్లు, చదల జానకి రామలింగం, పాలపర్తి వీరయ్య, బొజ్జగాని కోటేశ్వరరావు యారబడి బసవయ్య గార్లు గూడా పాల్గొన్నారు

ఖమ్మం జిల్లా ఎరుకల సంఘం కార్యాలయంపద్ద వందేమాతరం గీతాలాపనతో సమావేశకర్త, ఆంధ్రరాష్ట్ర ఎరుకల సంఘాధ్యక్షుడు శ్రీ పొన్నాడ సత్యనారాయణ జాతీయజండా ప్రతిష్ఠించారు వారు ఉపన్యసించుతూ "బ్రిటిషు ప్రభుత్వం ఎరుకలజాతి మొత్తాన్ని కేవలం దొంగజాతిగా పరిగణించి ప్రజల్లోనూ, ప్రభుత్వంలోనూ పలుకుబడి లేకుండా చేసింది వీరిని సంస్కరించటానికి బదులు నిషేధాజ్ఞను రుద్ది అనేక యిబ్బందులు పాలుచేసింది స్వతంత్ర భారతం అవతరించగానే నిషేధాజ్ఞను రద్దుచేశారు అంతేకాదు హరిజన, ఆదివాసి తదితర వెనుకబడిన జాతుల సత్వర అభివృద్ధికి ఎంతో కృషిచేస్తూంది దీన్ని గుర్తించి మనమంతా మన ప్రభుత్వాన్ని బలపర్చి ముందుకు పోవాలి" అన్నారు.

మధ్యాహ్నం సమావేశంలో హైదరాబాద్ కేంద్ర సంఘ ఉపాధ్యక్షుడు శ్రీ కె పోచిరాజం ప్రారంభోపన్యాసం చేశారు. ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకుడు శ్రీ కీలం సిద్ధారెడ్డి ఉపన్యసిస్తూ దేశం స్వతంత్రం అయాక చదువుకు నే ప్రతి వ్యక్తికి అవకాశం కలిగిందనీ, ప్రతి భారతపౌరుడు సుఖశాంతులు అనుభవించాలనీ అంటరానితనం తరిమివేయాలనీ గృహపరిశ్రమలు అభివృద్ధి కావాలనీ దేశజనాభాలో నూటికి 75 వంతులున్న యీ ప్రజలు తమ పేటు పూర్తిగా అంతా ఐక్యంగా ఉండి పథకాలను వినియోగించుకున్నట్లయితే పరిపాలన చేజిక్కించుకోవచ్చు నని అన్నారు.

ఐసెన్ హోవర్‌కు బుల్గానిన్ లేఖ

పరస్పర సానుభూతి

పారిస్, అక్టోబరు 28 ఆయుధాల తగ్గింపు విషయమై అమెరికా, రష్యాలు జరుపుతున్న కృషి జయప్రదమై, తిరుగు అణుబాంబుల్ని పద్ధతి రూపొందగలదని ఆశిస్తూ రష్యా ప్రధానమంత్రి బుల్గానిన్ అమెరికా అధ్యక్షుడు ఐసెన్‌హోవర్‌కు ప్రత్యుత్తరం పంపినట్లు నేడు టాస్ వార్తాసంస్థ ప్రకటించింది

తాను అదివరకు ఉత్తరంలో చెప్పి వున్న సూచనలను ఐసెన్‌హోవర్ సానుభూతితో పరిశీలిస్తున్నందుకు బుల్గానిన్ సంతృప్తిని వెల్లడిచేశారు "మీరు యీ విషయానికి ఇంత ప్రాముఖ్య ఇస్తున్నందుకు సంతోషిస్తున్నాను ఈ కృషిలో మనం జయప్రదం కాగలదనే నేను ఆశిస్తున్నాను" అని ఆయన వ్రాశారు

శ్రీ బుల్గానిన్ తొలి ఉత్తరానికి ఐసెన్ హోవరు అక్టోబరు 12 న సమాధానం ఇచ్చారు దానికి మొన్న గురువారంనాడు బుల్గానిన్ ఈ సమాధానం పంపించారు

ఐసెన్‌హోవరు ఆరోగ్యం త్వరలో బాగుపడాలని మాస్కోలో తామంతా ఆశిస్తున్నట్లు గూడా తన ఈ ఉత్తరంలో బుల్గానిన్ తెలియజేశారు.

మధిర పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ చెరుకుమల్లి హనుమయ్య ఎరుకల జాతి ప్రజలు తమ పిల్లల్ని తప్పక చదివించాలని, అని నీతిని పోగొట్టుకొని ఖుంచి మార్గాలజ్ఞానా మందుకు రావాలన్నారు. శ్రీ మిరియాల నారాయణగుప్త తాము చిన్నతనం నుంచి ఏదైతే ఆశించారో, అది యీనాడు పెట్లు పెట్లుగా ఆచరణలోకి వస్తున్నదనీ ప్రతివారు విద్య నభ్యసించాలనీ అన్నారు తరువాతి తొలుతా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ అవధానుల వీరాంజనేయశాస్త్రి ఆంధ్రరాష్ట్ర ఎరుకల సంఘ కార్యదర్శి శ్రీ రామేశ్వరం నాగయ్య, శ్రీ జనిరాంచేన్ ఉపన్యసించారు.

సమీపాన ఖమ్మంజిల్లా ఎరుకల సంఘ మహాసభకు 25 గురితో కూడిన తాత్కాలిక కార్యనిర్వాహక సంఘాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ శ్రీరాం సుబ్బారావు వందన సమర్పణతో సమావేశం ముగిసింది

శరణార్థులకు లోపంచేయడం లేదు

ధనాన్ని సరిగా వాడాలని హెచ్చరిక

జాలిలింగు, అక్టోబరు 22 శరణార్థులకు పునరావాస సౌకర్యాలు కల్పించేందుకు గబుక్కు లోటులంటూ ఎన్నడూ లేదు ద్వితీయ ప్రణాళికా కాలంలో తూర్పు పాకిస్థాన్‌నుంచే వచ్చిన శరణార్థులకు పునరావాస సౌకర్యాలక్రింద రూ 115 కోట్లు భారతప్రభుత్వం ఖర్చుచేసిందని కనుక కావలసిందల్లా యీ డబ్బును సక్రమంగా త్వరగా వాడటమే ఈ బాధ్యతను తూర్పు రాష్ట్రాలు సేవాసక్తితో శ్రద్ధగా పనిచేర్చాలి వీరిని అలక్ష్యంచేస్తే పెద్దనేరం అవుతుంది" అని కేంద్ర పునరావాసశాఖ మంత్రి శ్రీ ఖున్నా నేడు తూర్పురాష్ట్రాల పునరావాస మంత్రుల సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు

శరణార్థులలో ప్రభుత్వ కార్యకలాపాలపట్ల విశ్వాసం కలిగిందనేకపోతే ఇలాటి సమావేశాలు జరపడం అర్థరహితం కాగలదని హెచ్చరించారు

క్షయపీడితులు

శ్రీమతి కణుకాశ మాట్లాడుతూ రాష్ట్రంలోని శరణార్థులలో 8 వేల మంది క్షయరోగం బయల్దారని వీరికిచ్చిన సౌకర్యాలు చాలా స్వల్పమనీ, కనుక తగిన సౌకర్యాలు కల్పించేందుకు కావలసిన ధనం ద్వితీయ ప్రణాళికలో కేటాయించాలని కోరారు. త్రిపుర ఛీఫ్ కమిషనరు మేజరు జనరల్ హెచ్ యల్ అటల్ బీహారు నుంచి వచ్చిన శ్రీ ఖాజర్ ముసేమి మాడేలేమ రాష్ట్రాలలో చిన్న శరణార్థులలో క్షయవ్యాధి పీడితులవుతున్నారని ఆందోళన పడిబుచ్చారు

ఈ విషయం తీవ్రంగా పరిశీలించి వ్యాధి నిరోధానికి తగిన చర్యలను భారత ప్రభుత్వం తీసుకోగలదని శ్రీ ఖున్నా హామీ నిచ్చారు

1952 అక్టోబరు 15 తరువాత వలస వచ్చినవారు తగిన పత్రాలను చూపిస్తేగాని శరణార్థులుగ గుర్తించరాదని నేటి సమావేశంలో నిరయించారు

తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి పరిశీలన

ఢాకా, అక్టోబరు 22: శరణార్థుల పునరావాస సౌకర్యాల గురించి ఢాకా లింగు సమావేశం చేసిన సిఫార్సులను తాము పరిశీలిస్తున్నామని, వీటిలో అధిక భాగం కేంద్ర అధికారాలకు చెందినవనీ తూర్పు బెంగాల్ ముఖ్యమంత్రి అబు హుసేన్ సర్కార్ చెప్పారు

భారత పాకిస్థాన్‌ల మధ్య ప్రయాణ నిబంధన సడలింపు తదితర సమస్యల గురించి భారత హైకమిషనరు శ్రీ జేకాయ్ నేడు శ్రీ సర్కార్‌తో చర్చించారని తెలుస్తున్నది

భారతదేశం పై బెల్జియం అభాండాలు

సమితిలో ఖండన

న్యూయార్క్ సిటి, అక్టోబరు 22 సమితి ధర్మకర్తృత్వ సంఘంలో బెల్జియం ప్రతినిధి పీటర్ మాన్స్ అనే ఆయన భారతదేశంలో జాతి వివక్షతగా వున్నదని చేసిన వాదాన్ని ఖండిస్తూ భారత ప్రతినిధి శ్రీ ఏ డి మణి బొంబాయి విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు అన్నమాటలను ఛలో వినిపించి "మా దేశంలో చదువుకునేవారికి వచ్చిన నీగ్రోలను మాతో సమానంగా చూచుకుంటున్నాము" అని స్పష్టం చేశారు

భారతదేశంలోని ఆఫ్రికన్ విద్యార్థుల సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ ఎన్ జోగన్, బొంబాయిలో చదువుకుంటున్న ఆఫ్రికన్ విద్యార్థి శ్రీ జోసఫ్ అన్నమాటలు గూడా ఉదహరించారు.

ఈ ఇద్దరు ఆఫ్రికన్‌లను భారతీయులు ఎలాటి వివక్షత లేకుండా సమానస్థాయిలో చూస్తున్నారని, భారత ప్రభుత్వం తమకు అన్నివిధాలా సహాయం చేస్తున్నది అని వున్నారు

బెల్జియం ప్రతినిధి భారతదేశంలో జాగాలలో పరబలిని గూర్చి గూడా తమ ఉపన్యాసంలో ప్రస్తావించగా, ఆ ప్రసంగాన్ని గూడా శ్రీ మణి ఖండించి 1947 ముందు బ్రిటిష్‌వారు బాగా జాతిని అణిచివుంచారని ఆ తర్వాత స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం మీ భారతప్రభుత్వం జాగాలకు ఎంతో మేలుచేస్తున్నారని అని, తన ప్రక్కనే కూర్చున్న మరో భారతప్రతినిధి శ్రీమతి ఖోంగ్‌మాన్‌ను చూపి ఈవిడ అజాగజాతులకు భారత పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తున్నదనేదానికి ఛలో అంతా ఆశ్చర్యపోయారు

వింధ్యవాసిని అలయానికి వెండితొడుగు

బెనారస్, అక్టోబరు 28 వింధ్యవాసినీ దేవాలయం కుడ్యాలకు, శిఖరానికి విజయనగరం మహారాజకుమార్ పర్ విజయ రూ 80 వేల విలువచేసే వెండి తొడుగు చేయించారు వింధ్యవాసినీ దేవిఆలయం మీర్జాపూర్ జిల్లాలో వింధ్య పర్వతప్రాంతాలలో ఉన్నది ఇది అత్యంతపవిత్రమైన పుణ్యక్షేత్రం ఈ దేవాలయానికి చేయించిన వెండితొడుగు అంతా కాశీలో తయారుచేశారు

శ్రీ వేదాంతం జగన్నాథాచార్యులు

తిరుపతిలో సన్మానం

తిరుపతి అక్టోబరు 21: పండిత రత్న వేదాంతం జగన్నాథాచార్యులు (దేవస్థానం అసానవిద్వాంసులు)గారిని నిన్నరాత్రి తిరుపతిలో సన్మానించారు ధర్మకర్తలు శ్రీయుతులు డి. సూర్యనారాయణ, ఆర్ నాదమునిరెడ్డి, వి అప్పలస్వామి ఎగిక్యూటివ్ ఆఫీసరు శ్రీ సి అన్నారావు ఆయనను ఆలయమర్యాదలతో గౌరవించి గర్భగుడిలోకి తీసుకుపోయినారు అక్కడ ఆస్థానపండితులు స్వామివారికి ప్రారభాదికాలు జరిపిన అనంతరం దేవస్థానంవారు ఆయనకు వస్త్రభూషణములతో బహూకరించారు (స్వ వి)

కౌతాళం గ్రామస్థుల విరాళం

కౌతాళం, అక్టోబరు 28 ఉన్నత ప్రాథమికపాఠశాల నిర్మించడానికి మాతృశిశు సంరక్షణకేంద్రం ఏర్పాటు చెయ్యడానికి పొరుగు 3 ఎకరాల భూమి, 7 వేల రూపాయలు ఇచ్చారు పంచాయతీబోర్డు మురుగు నీటిపారుదల సౌకర్యాలకు లోడ్డు నిర్మాణానికి 3 వేల రూపాయలు ఇవ్వడానికి అంగీకరించారు

హత్యాగ్రామస్థుల శ్రమదానం

హత్యాగ్రామ పంచాయతీబోర్డులు ఇచ్చిన 7 వేల రూపాయల విరాళంతోను మాతృశిశుసంరక్షణ కేంద్రము మొదలైనవి నిర్మించడానికి కాయకస్తులు పాటుబడగల మని వాగ్దానం చేశారు. సమీపంలో ఉన్న చుడి గ్రామస్థులుగూడా హైస్కూలు భవన నిర్మాణానికి 8 ఎకరాలభూమి దానం చేశారు.

సమావేశానికి కార్యకర్తలు, హైస్కూళ్లు మొదలైనవి నిర్మించడానికి అధమం వలలై ఎకరాలభూమి, తగినంత ధనము సమకూర్చాలని కాయకస్తులు ప్రయత్నిస్తున్నారు.

పశ్చిమకృష్ణా కాంగ్రెస్

విజయవాడ అక్టోబరు 18 జిల్లాలో భూదాన సంపత్తిక్రమ దానాల గురించి విరివిగా ప్రచారంజరిపి దాన సేకరణ చేయడానికి ఈ క్రిందివారితో ఒక ఉపసంఘాన్ని పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెస్ కార్యవర్గం నియమించింది శ్రీయుతులు అయ్యదేవర కాళేశ్వరరావు కలపాల సూర్యప్రకాశరావు, అక్కినేని భాస్కరరావు కేపాల బుచ్చిరామశేషయ్య శ్రీ పి, యం ఆర్ అప్పారావు, కొల్లు చిన్నరామస్వామి, కాకాని వెంకటరత్నం, పేట బాపయ్య, ఈడ్పుగంటి రాఘవరావయ్య, దుగ్గిరాల సత్యనారాయణరావు పెద్దిరి వెంకటసుబ్బయ్య మరుపిళ్లి చిట్టి మూగంటి రామయ్య ఆగర్ల మూడి రామకోటయ్య

జిల్లాకాంగ్రెస్ సంఘానికి విరాళాలు పోగుచేసేందుకు శ్రీ దుగ్గిరాల సత్యనారాయణరావు శ్రీ ఈడ్పుగంటి బాలవీరరాఘవయ్య శ్రీ కాకాని వెంకటరత్నంతో ఒక ఉపసంఘాన్ని వేశారు.

తొలుకాశ్రటణకాంగ్రెస్ సంఘాల కార్యవర్గాల ఎన్నికలు జరిపించేందుకు ఉద్యోగులను, నేతలను, ఎన్నికధికారులను నిరయించారు

అణ్వస్త్రాల ప్రయోగ ఫలం

మానవజాతి పతనం

జెనీవా, అక్టోబరు 28: అణ్వస్త్రాలయుద్ధం ప్రపంచంలో సర్వనాశనం కావడానికి కారణమవుతుందని వైద్యశాస్త్రజ్ఞులు హెచ్చరించారు మానవ జాతిని తరతరాలుగా పతనం చెందేట్లు చేస్తుందని అమెరికా అణుశాస్త్రజ్ఞుడు డా॥ విలియం, సి పేలింగ్ పిల్లలకు చేశారు

అమెరికామీద సరి రూ చి 40 సూపర్ బాంబులను ప్రయోగిస్తే సగం పెగా జపాన్ నాశనమై పోగలదని గూడా ఆయన అన్నారు

"అంతర్జాతీయమైన తగాదాలను పరిష్కరించుకోటానికి యుద్ధం ఒక మార్గగా వుండేదనే నేను భావిస్తున్నాను అయితే ఈ అణ్వస్త్రోదయ అణుయుద్ధం జరిగి అంతా నాశనమైన తర్వాత వస్తుందో, లేక అన్నిరాజ్యాలు ముందుగానే జాగ్రత్తపడి యుద్ధం వదనుకుంటే వస్తుందో మాత్రం నేను చెప్పలేను అన్నారు

నూనె కొవ్వు పదార్థాల ప్రదర్శన

బొంబాయి అక్టోబరు 22 నూనె కొవ్వు జాతికి సంబంధించిన ఇతర పదార్థాలకు దేశ ఆర్థిక వ్యవసాయలోగల ప్రముఖ స్థానాన్ని అందరి దృష్టికి తెచ్చేందుకు ఒక గోష్ఠి, ప్రదర్శన ఈ నెల 31 వ బంబరు 1 తేదీలలో ఇక్కడ జరుగుతాయి వీటిని కేంద్ర సహాజపంపదల శాఖామంత్రి శ్రీ కె డి మాలవియా ప్రారంభిస్తారు

నూనె వర్తకుల సంఘం జాతీయ పరిశోధనాశాలల, దేశీయ, విదేశీ వాణిజ్య వర్గాల సహకారంతో ఈ ప్రదర్శనను నిర్వహిస్తుంది ప్రదర్శన వారం రోజులపాటు నిర్వహిస్తారు దేశంలో ఇటువంటిది జరగడం ఇదే మొదటిసారి

కోసగిలో పాఠశాల భవనానికి విరాళం

భారతసేవక్ సమాజ సభ్యులకృషి

కోసగి, అక్టోబరు 26 ఇక్కడ ఉన్నత పాఠశాల భవనం నిర్మించడానికి శ్రీ ఏలూరు శేషయ్యగారు ఎకరాల భూమి, రూ 13 వేల రొక్కము విరాళమిచ్చారు దీనిని ఏలూరు తంగమ్మ పెట్టి పాఠశాల అని పిలుస్తారు.

ఒక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయడానికి పొరుగులంతా కలసి రూ 4 వేలు ఇచ్చారు. భవన నిర్మాణానికి శ్రీ డి తిరన్న 8 ఎకరాల భూమి ఇచ్చారు

భారత సేవక్ సమాజంలో 50 మంది సభ్యులుగా చేరి వెంటనే రెండవ రూపాయలు తంగాలు పోగు చేశారు. ఉద్యోగస్థులు గ్రామస్థులు చాలామంది భారత సేవక్ సమాజంలో సభ్యులుగా చేరారు.

పిమ్మట సమాజ్ కార్యనిర్వాహకవరం ఏర్పాటు చేశారు నెలకు 4 వ తేదీలోగా రెండవ మంది సభ్యులను శేర్వాలని నిర్ణయించారు రూ 16 వేలు చేసి గురుకులం నిర్మించాలని కూడా నిర్ణయించారు

మురుగునీటి పారుదల సౌకర్యాలకు పంచాయతీ బోర్డు 20 వేల రూపాయలు సహాయం చెయ్యడానికి అంగీకరించారు

ఆహార వ్యవసాయ దినోత్సవంలో సమాజికోన్నత ఉద్యోగి, ఎ సత్యనారాయణగారు, జాతీయ విద్యా కార్యక్రమాల ప్రాముఖ్యాన్ని వివరించారు

దుర్గాపూరు ఉక్కు ఫ్యాక్టరీపై చర్చలు

న్యూఢిల్లీ, అక్టోబరు 22 పశ్చిమ బెంగాల్‌లో దుర్గాపూర్ వద్ద ప్రభుత్వం నెలకొల్పదలచిన ఉక్కుకర్మాగార నిర్మాణం విషయమై బ్రిటిష్ ఉక్కు పరిశ్రమసంస్థ ప్రతినిధివర్గంతో కేంద్ర ప్రభుత్వ ఇనుము ఉక్కు వ్యవహారాల శాఖ ప్రతినిధులు ఇవాళ చర్చలు ప్రారంభించారు.

రజకులకు నీటి సౌకర్యం

పాతచీరాల సభ విజ్ఞప్తి

చీరాల అక్టోబరు 20 రజక వృత్తికి నీటివసతి కల్పించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించకపోవడం రజకులకు ఉపకారంగలేని ఆదేశాన్ని జారీచేసినందుకు విచారిస్తూ పరాసరిని ప్రభుత్వమే ఈ వృత్తికి నీటి సౌకర్యం కలిగించటానికి జిల్లా ప్రాంతాలలో ఉన్న చెరువులను రజక జనసేవా సంఘాలకు కేటాయించవలసిందని నిన్న పాతచీరాల రజకజన సేవాసంఘం సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు

సభకు ఆంధ్రరాష్ట్ర రజకజనసేవా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వేమవరపు వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు వైద్యవిద్వాన్ శ్రీ చెన్నుపలి అవధానిగం సజ్జా సుబ్బారావు భీమవరపు రామస్వామిగారలు మాట్లాడారు. స్వ వి

నవాబుపాలెం మార్కెటింగు సంఘం

తాడేపల్లిగూడెం, అక్టోబరు 21 నవాబుపాలెం మార్కెటింగు సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన డైరెక్టర్లుగా శ్రీయుతులు పత్తి బ్రహ్మన్న, సుద్దిశేషయ్య వేమూరి గోపాలకృష్ణమూర్తి, పెనుమర్తి భూపాలరాయుడు వల్లభుని వెంకటరత్నం పెమ్మరాజు బాబూరావు, పరిమి సూరయ్యగార్లను యెన్నుకున్నారు. అధ్యక్షులుగా శ్రీ పత్తి బ్రహ్మన్నను, ఉపాధ్యక్షులుగా శ్రీ సుద్దిశేషయ్యను యెన్నుకున్నారు పవాబ్‌పాలెం మార్కెటింగు సంఘాన్ని తాడేపల్లిగూడెం మార్కెటింగు సంఘంలో కలిపివేయటానికి తీర్మానించారు నరసింహదేవర సత్యనారాయణగారి మృతికి సంతాపం ప్రకటించారు (స్వ వి)

హరికథకునికి సన్మానం

నెల్లూరు పౌరుల బహూకరణలు

నెల్లూరు, అక్టోబరు 20 నెల్లూరు పౌరులు హరికథా కళులైన శ్రీ వేదభట్ల వెంకటరమణ భాగవతులవారిని సత్కరించి, రూ 1336 బహూకరించారు

శ్రీ వెంకటరమణభాగవతులు ఇక్కడ నెలరోజులుగా భారత రామాయణముల నుంచి 36 హరికథలను కన్యకాపరమేశ్వరి ఆలయంలో గానంచేశారు. వేలకొలది జనుల ఆయన కథలనువిని ఆనందించారు

సభ్యాసభ శ్రీ కాబుసెట్టిశేషయ్య శ్రేష్ఠి అధ్యక్షతన జరిగి ఈ సందర్భంలో భాగవతులవారికి పూర్తివస్త్రములను సభాధ్యక్షులు పౌరులతరపున కట్టబెట్టారు భాగవతులవారిని ప్రశంసిస్తూ శ్రీయుతులు అనంతభట్ల ఆదిశేషయ్య, శ్రీ జజ్వాజి సుబ్బారాయుడు పప్పు ఇంద్రగంటి సుబ్రహ్మణ్యం, చింతా సత్యనారాయణ ప్రభృతులు మాట్లాడారు అనంతభట్ల ఆదిశేషయ్యగారు ప్రశంసా పంచరత్నాలను రచించారు

పురస్త్రీలు భాగవతులవారికి ప్రత్యేకముగా ఒక బంగారు పింగాణీబొట్టు మను, శ్రీ బి సుబ్బరాయుడు శ్రేష్ఠి బంగారు ఉంగరాన్ని శ్రీ పెనుబోలు సుబ్బరామయ్య పెంగుమారు పట్టువస్త్రములను బహుమానించారు

ఆహార వ్యవసాయసమితి వార్షికోత్సవం

అరగొండ అక్టోబరు 23: 17 వ తేదీన ఉన్నతపాఠశాల భవనంలో కరెస్పాండెంటు యాగంటిగారి అధ్యక్షతన ఆహార వ్యవసాయసమితి దశమ వార్షికోత్సవం జరిగింది

గాదిరాజు రామమూర్తి గారు ఈ సమితి ఆహార వ్యవసాయ విషయాలలో చేస్తున్న కృషి సభ్యులకు తెలియజేశారు

పిమ్మట రాజారెడ్డిగారు ప్రసంగిస్తూ అరగొండ గ్రామంలో ఒక వైద్యశాల ఏర్పాటుచెయ్యాలనీ కొల్లాపిక పరిఅయిన ధరలు నిర్ణయించాలనీ, రామన్న చెరువుకు మరమ్మత్తులు చెయ్యాలనీ కోరారు

తెనాలి తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు

తెనాలి అక్టోబరు 20 తెనాలి తాలూకా కాంగ్రెసు అధ్యక్షు ఎన్నికకు ఎన్నికోద్యోగి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు అధ్యక్షతన జరిగినది 76 మంది సభ్యులకుగాను 74 మంది సభ్యులు హాజరైనారు శ్రీ వెనిగళ్ళ రామకోటయ్యకు శ్రీ అనుకు సుబ్బారెడ్డికి పోటీజరిగినది రహస్య బాలెట్ పద్ధతిన వోటింగు జరిగినది. శ్రీ సుబ్బారెడ్డికి 40 వోట్లు శ్రీ రామకోటయ్యకు 34 వోట్లు వచ్చినవి శ్రీ సుబ్బారెడ్డి గెలుపొందినట్లు ఎన్నికోద్యోగి ప్రకటించారు

అనంతరం శ్రీ అనుకు సుబ్బారెడ్డి లోగడ తాలూకా కాంగ్రెసుకు ప్రధాన కార్యదర్శిగావుండి కాంగ్రెసుకు చేసిన సేవను ప్రశంసిస్తూ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు కాసత సభ్యులు శ్రీ పుతుంబాక శ్రీరాములు డాక్టరు పుల్లేటి కృష్ణమూర్తి మాట్లాడారు శ్రీ సుబ్బారెడ్డి తమ విజయమునకు తోడ్పడినవారికందరికి కృతజ్ఞతను తెలిపారు. కార్యవర్గమును ఏర్పరచుటకు అధ్యక్షులకి అధికార మివ్వటమయినది (స్వ వి)

కడపజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు

కడప, అక్టోబరు 20 ఈ జిల్లా కాంగ్రెసుకు శ్రీ వి రామారెడ్డి అధ్యక్షుడుగా ఎన్నికైనారు వీరికి శ్రీరావుల మునిరెడ్డికి పోటీజరిగింది. మొత్తం 112 మందిలో 101 మంది సభ్యులు హాజరైనారు శ్రీ రామారెడ్డికి 69 శ్రీ మునిరెడ్డికి 29 వోట్లు వచ్చాయి. అభ్యర్థులు వోటుచేయలేదు ఒకవోటు చెల్లలేదు కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకునే అధికారం అధ్యక్షులకి ఇచ్చారు. (స్వ వి)

అమ్మకంపన్ను చట్టసవరణ

కర్నూలు, అక్టోబరు 22 అమ్మకంపన్ను ద్వితీయ సవరణచట్టానికి రాష్ట్రపతి అక్టోబరు 17 వ తేదీ ఆమోదం తెలిపారు ప్రతినూలు, లేదా పట్టు కలుపుతో తయారయ్యే సున్నిత, అతి సున్నిత మధ్యతరగతి మిల్లు వస్త్రాలపై మొదటి అమ్మకంపై రు 1 కి 0-1 కి పన్ను విధించడానికి యీచట్టం అధికారమిస్తుంది విలువైన రాళ్ళ అమ్మకంపైకూడా రూ 1 కి అర్ధణా పన్ను విధిస్తారు.

ఎమ్మిగనూరు చేనేత సహకార ఉత్పత్తి
మరియు
విక్రయ సంఘము లిమిటెడ్,
ఎమ్మిగనూరు

పై సంఘపు చేనేత బట్టల విక్రయశాల
బ్రాడీపేట మెయిన్ రోడ్డు శివ లైను గుంటూరులో
విజయ దశమినాడు (26-10 55 తేది) తెరువబడు నని
తెలుపుటకు మే మెంతయో సంతోషించుచున్నాము

దయచేసి ఒక్కమారు మా విక్రయశాలకు
రా ప్రార్థన

ప్రతి రూపాయకు రు 0-1 6 రిబేటు ఇవ్వబడును

భోజనం చేసిన తృప్తికరంగా ఉంటున్నదా?

అరోగ్యవంతులకు మంచి ఆహారమంటే-ఇష్టం కాని అజీర్ణం వికారం ఒక్కొక్కప్పుడు ఆకలికి భంగం కలిగిస్తాయి. అప్పుడే ఒక మోతాదు మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పొడరు తీసుకో వలసిన సమయము. శరీరంలో ఏదో చెడినప్పుడు ప్రకృతి ఎల్లప్పుడూ హెచ్చరిక ఇస్తుంది అందువల్ల అట్టి సూచనలను ఉపేక్ష చేయవద్దు ఒక మోతాదు మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పొడరు నిరపాయంగా అస్వస్థతను సరిచేస్తుంది

ఒక్క మోతాదు
వెంటనే శమనం ఇస్తుంది!

కడుపు నొప్పులు, కడుపులో వాయువు గుండె మంట పులి త్రేపులు వికారము నివారించి మెక్లీన్ బ్రాండ్ స్టమక్ పొడరు వెంటనే శమన పరుస్తుంది. క్రింది పంతకంగల అసలైన మందు కొరిదు చేయునప్పుడు చూచి కొనుడు.

ఖరీదు
రు 2/7
(స్థానిక పన్నులు అదనము)

మెక్లీన్
బ్రాండ్ స్టమక్ పౌడరు

దిగువ సైజుల్లోగూడా దొరుకుతుంది చిన్న ప్యాకెట్లు కుటుంబంసైజు సీసాల ఖరీదు వరుసగా రు 1/4 లు రు 5/11 లు, స్థానిక పన్నులు అదనము.



Printed and Published for Nageswara Rao Estates Ltd by S Radha Krishna at The Andhra Patrika Press. 6&7 Thambu Chetty St Madras-1 Editor S Sambha Prasad